పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 149 | శనివారం 14-3-2026 | పేజీలు 12 | వెల 5/-

# భవిష్యత్తు తరాలు క్షమించవు

చరిత్రను ఇప్పుడు కాకపోతే ఎప్పటికీ తిరగరాయలేం

## 'మూసీ ప్రాజెక్టులపై వివరణ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 13 మీడియా టుడే**
మూసీ నదిని అభివృద్ధి చేసి పర్యాటక, అభివృద్ధి కేంద్రంగా తయారు చేసుకోవాల్సిన అవసరముందని, సమాజ పరిణామ క్రమంలో వస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర క్షమించదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. చరిత్రను ఇప్పుడు తిరగరాయకపోతే ఎప్పటికీ రాయలేమన్న విషయం మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్న మేధావులకు అర్థం కావడం లేదా!? అని ప్రశ్నించారు. భవిష్యత్తు తరాల కోసం చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో ఏ పేదవాడికి అన్యాయం జరగనివ్వబోమని, ఏ పేద వ్యక్తిని నిరాశ్రయుడిని చేయబోమని, ఎవరి ఆస్తులను గుంజుకోబోమని స్పష్టం చేశారు. పేదలకు నష్టం, ఇబ్బంది కలిగించడానికి గానీ, రియల్ ఎస్టేట్ ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రజా ప్రభుత్వం పని చేయడం లేదని తేల్చి చెప్పారు. తెలంగాణను గొప్ప ఆర్థిక రాష్ట్రంగా నిలబెట్టేందుకే పని చేస్తుందన్నారు. మూసీ ప్రాజెక్టు పునరుజ్జీవం, దా నికయ్యే ఖర్చు సహా ప్రాజెక్టు వివరాలను తెలిపేందుకు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సీఎం రేవంత్ మాట్లాడారు. "మూసీ పునరుజ్జీవనం విషయంలో నాకు కూడా సానుభూతి ఉంది. అయితే, రంగారెడ్డి జిల్లా పరిధిలో కాకుండా కింది భాగాన ఉన్న నల్గొండ జిల్లా గురించి ఎందుకు ఆలోచించడం లేదు!? పశువుల కళేబరాలు, ఫార్మా రంగం కాలుష్యం, నగర డ్రైనేజీ నీరు, ఆత్మహత్యలు చేసుకున్న వారి కళేబరాలు తదితరాల భరించలేని కంపుతో మూసీ విషపు కూపంగా మారింది. ఇది నల్లగొండ జిల్లా ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. భువనగిరి, ఆలేరు సహా నదీ ప్రాంతంలో నివసిస్తున్న ఆడపిల్లలు పెళ్లిళ్లు అయిన తరువాత ప్రెగ్నెన్సీ విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ పండే పంటలు విషపూరితం. మూసీ ప్రాంతం నివాసయోగ్యం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం కూడా తేల్చింది. మూసీ ఒకప్పుడు ఎంతో గొప్ప నది. ఇప్పుడు విషంతో నిండి కాల గర్భంలో కలిసిపోతోంది. ఎంతో చరిత్ర కలిగిన మూసీని రాజకీయ అవసరాలు, ప్రయోజనాల కోసం, ఉద్దేశపూర్వకంగా కాలగర్భంలో కలిపేద్దామా, లేదా నగర చరిత్రను పున రుజ్జీవింప చేసుకుందామా!?" అని ప్రశ్నించారు. నగరంలో కూడా మూసీ పరీవాహక ప్రాంతంలో కుటుంబాలు నివసించే పరిస్థితి లేదని, పిల్లలు బడులకు వెళ్లేందుకు ఆస్కారం లేదని వివరించారు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగెత్తాల్సిన పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితిని మార్చాలని ప్రయత్నిస్తుంటే బుల్డోజర్లు, జేసీబీలు తీసుకుని వస్తున్నారని కొందరు.. మూసీ బ్యూటిఫికేషన్‌ను లూటిఫికేషన్ అని మరికొందరు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ తమవైపు ఏమైనా తప్పులుంటే సూచించాలని, వాటిని చెబితే.. మార్చుకుని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్లగొండ జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతుందని, పేదవారిని నిరాశ్రయులను చేయాలని గానీ, పేదవారితో యుద్ధం చేయాలని గానీ ప్రభుత్వం అనుకుంటుందా!? అని ప్రశ్నించారు. ప్రపంచంలో నదీ జలాల వెంటే అభివృద్ధి జరిగిందని, లండన్లోని థేమ్స్, సింగపూర్, హాట్సన్, సబర్మతి సహా చాలా ప్రాంతాలను సందర్శించానని, వాటి స్ఫూర్తితోనే మూసీ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

# అబ్రహం లింకన్ యుద్ధనౌకపై దాడి!

**క్షిపణులు, డ్రోన్లతో చేసిన దాడుల్లో అమెరికా**
**విమాన వాహక యుద్ధ నౌక దెబ్బతిన్నదన్న ఐఆర్‌జీసీ**
**నౌక గల్ఫ్ ఆఫ్ ఒమన్ నుంచి వెనక్కి తిరిగి అరేబియాలోకి వెళ్లిందని ప్రకటన**



**వాషింగ్టన్, మార్చి 13: మీడియా టుడే**
అమెరికాకు చెందిన కీలక విమాన వాహక యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై దాడులు చేశామని ఇరాన్ ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) శుక్రవారం ప్రకటించింది. ఇరాన్ ప్రాదేశిక జలాల నుంచి సుమారు 340 కిలోమీటర్ల దూరంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతంలోని మోహరించిన ఈ యుద్ధనౌకపైకి అత్యాధునిక క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించామని.. దాడిలో యుద్ధ నౌకకు గణనీయంగా నష్టం వాటిల్లిందని పేర్కొంది. దీనితో యుద్ధ మోహరింపు నుంచి అబ్రహం లింకన్‌ను వెనక్కి తీసుకుని, వేగంగా అరేబియా సముద్రంవైపు తరలించారని ఐఆర్‌జీసీ వెల్లడించింది. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధనౌకపై దాడి, నష్టం విషయంలో అమెరికా తగిన స్పష్టత ఇవ్వలేదు. ఇరాన్‌కు చెందిన ఒక నౌక.. 'అబ్రహం లింకన్'కు చాలా దగ్గరగా వచ్చిందని.. వెంటనే నౌకాదళ మార్క్-45 గన్‌తో దానిపై కాల్పులు జరిపామని అమెరికా రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ఆ గుళ్లను తప్పించుకుంటూ ఇరాన్ నౌక వెనుదిరిగి పారిపోయిందని... వెంటనే ఒక యుద్ధ హెలికాప్టర్‌ను పంపి ఇరాన్ నౌకపై రెండు హెల్‌ఫైర్ క్షిపణులతో దాడి చేశామని వెల్లడించారు. అయితే ఇరాన్ నౌక ధ్వంసమైపో యిందా, అందులోని సిబ్బంది ఏమయ్యారన్న వివరాలు వెల్లడించలేదు. అబ్రహం లింకన్ నౌకపై మోహరించి ఉన్న ఎంహెచ్-60ఆర్ సీహాక్, ఏహెచ్-1జెడ్ వైపర్ హెలికాప్టర్లకు హెల్‌ఫైర్ క్షిపణులను ప్రయోగించే సామర్థ్యం ఉంది. ఇరాన్ నౌకపై దాడికి వీటిలో దేనిని వినియోగించినదీ తెలపలేదు. నిజానికి అబ్రహం లింకన్ నౌకపై దాడి చేశామని ఇంతకు ముందు కూడా ఐఆర్‌జీసీ ప్రకటించింది. కానీ ఆ క్షిపణులు కనీసం నౌక సమీపంలోకి కూడా రాలేదని, నౌకకు ఏమీ కాలేదని అమెరికా పేర్కొంది. ఇప్పుడు మాత్రం నౌకకు ఎలాంటి నష్టం జరగలేదనే ప్రస్తావనేదీ చేయలేదు. ఇరాన్‌పై దాడి కోసం యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక యుద్ధ నౌక ఆధ్వర్యంలో యూఎస్ఎస్ స్ప్రువాన్స్, యూఎస్ఎస్ మైఖేల్ మర్ఫీ మిస్సైల్ డెస్ట్రాయర్లు, ట్యాంకర్ నౌకలు, ఫ్రిగేట్లతో కూడిన నావికా దళాన్ని అమెరికా జనవరి చివరిలో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌కు తరలించింది. అలలపై తేలియాడే ఓ చిన్న నగరం.. రన్‌వే సహా యుద్ధ విమానాలు కొలువైన చిన్న ఎయిర్‌బేస్.. ఒక వార్ కమాండ్ సెంటర్.. ఇవన్నీ కలిస్తే.. 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'. అణుశక్తితో నడిచే నిమిట్జ్-క్లాస్ విమాన వాహక యుద్ధ నౌక. 1989 నవంబరులో జల ప్రవేశం చేసింది. అణు శక్తితో నడుస్తుంది కాబట్టి ఎంతకాలమైనా, ఎంతదూరమైనా ప్రయాణించగలదు.

# రేవంత్‌రెడ్డి బుల్డోజర్ రాజ్ కనిపించట్లేదా?

## రాహుల్‌గాంధీకి బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీత

**హైదరాబాద్, మార్చి 13 మీడియా టుడే**



ఎలాంటి డీపీఆర్, ప్రణాళిక లేకుండా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చుతూ, అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వెనుక ఉద్దేశం ఏమిటని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి బుల్డోజర్‌రాజ్ రాహుల్ గాంధీకి ఎందుకు కనిపించడం లేదన్నారు. ఇప్పటికే చాదర్‌ఘాట్‌లో 300ఇళ్లు కూల్చారని హరీశ్‌రావు గుర్తు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చడానికి కాంగ్రెస్ నేతలు స్టార్ హోటల్లో కూర్చొని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళన అంటూ సీఎం లక్ష కోట్ల రూపాయల లూటీకి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## పేదల ఇళ్లు కూలిస్తే సహించబోం: రాంచందర్


**హైదరాబాద్, మార్చి 13 మీడియా టుడే**



మూసీ పునరుజ్జీవం పేరిట పేదల ఇళ్లు కూల్చివేస్తే ఊరుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని, పేదల ఇళ్ల కూల్చివేతను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును పాలకులు ఉదాహరణగా తీసుకోవాలని సూచించారు. ఒకప్పుడు కాలుష్యంతో నిండిన సబర్మతి నదిని నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నర్మదా నదితో అనుసంధానం చేసి ప్రక్షాళన చేశారని గుర్తుచేశారు. అక్కడ ఉంటున్న 4వేలమంది పేదలకు పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని వివరించారు.

# టెక్ బాటలో సాగుదాం

**లాభసాటి సాగుకు పంచసూత్రాలు: సీఎం**
**అగ్రి టెక్ విప్లవంలో 'మై ఫామ్' తొలి అడుగు**
**'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ఏర్పాటు**
**వరి సాగుతో అనుకున్నంత ఆదాయం లేదు**
**ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి**
**కృష్ణా జిల్లా సూరంపల్లిలో చంద్రబాబు వెల్లడి**



**విజయవాడ, మార్చి 13 మీడియా టుడే**
'రైతు కష్టం నాకు తెలుసు. ఓ మధ్యతరగతి రైతు బిడ్డగా చెబుతున్నా.. వ్యవసాయాన్ని లాభాల దిశగా నడిపించడానికి ఇక 'అగ్రి టెక్' దిశగా అడుగులు వేయబోతున్నాం. అగ్రి బిజినెస్‌మెన్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) ఏర్పాటు చేస్తా. సాగును సమూలంగా కొత్త పుంతలు తొక్కించడానికి పంచసూత్రాలతో ముందుకు వెళ్తాం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలోని మామిడి తోటల్లో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు రూ.2,675.97 కోట్లు విడుదల చేశారు. దీంతో ఈ ఏడాది మూడు విడతల్లో కలిపి రూ.8,985.41 కోట్లు జమ చేసినట్లయింది. అనంతరం రైతులనుద్దేశించి సీఎం ప్రసంగించారు. సంక్షేమ పథకాలు చెప్పిన సమయానికి అందించాలనే ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ-పీఎమ్ కిసాన్ అనుసంధానం చేశామన్నారు. అగ్రిటెక్‌లో భాగంగా పూర్తి స్థాయిలో ఏఐ ఆగ్రోనమి?స్టలను తీసుకొస్తున్నామని చెప్పారు. 'మై ఫామ్' యాప్ తెచ్చామని.. అగ్రి టెక్ విప్లవంలో ఇది తొలి అడుగుగా పేర్కొన్నారు. పంటలను ఫొటోలు తీయడం ద్వారా చీడపీడలు తెలుసుకోవడంతో పాటు వాటి నివారణకు ఏ విధంగా కృషి చేయాలన్నదానిపై ఈ యాప్ ద్వారా మరిన్ని సూచనలు అందుతాయన్నారు. తెలుగులో అడిగినా సమాధానాలు చెప్పే విధంగా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో బహుభాషల్లో పనిచేసే విధంగా మార్చుతామని చెప్పారు. ఎరువుల వినియోగం, వాతావరణ ఆధారిత వ్యవసాయం, నీటిపారుదల సలహాలు, పంటలకు అనుగుణంగా డేటా ఆధారిత సలహాలు, డ్రోన్లు, వ్యవసాయ యంత్రాల సేవలతో అనుసంధానం వంటివి చేపడతామన్నారు. డ్రోన్‌తో పిచికారీ, ఏఐ ఆధారిత కీటక గుర్తింపు వంటి అనేక విధానాలను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. వ్యవసాయం స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చివేసి లాభసాటిగా మార్చి వేసేందుకు పంచసూత్రాలు.. నీటి భద్రత.. డిమాండ్ ఆధారిత పంటలు.. అగ్రిటెక్.. ఫుడ్ ప్రాసెసింగ్... మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రాథమికంగా దీనిని అమల్లోకి తెచ్చామని.. రానున్న రోజుల్లో సమగ్రంగా అమలు చేస్తామని తెలిపారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. గతంలో కృష్ణా జలాలు సవ్యంగా రాకపోవడంతో పండించిన పంటలు తుఫాన్ల బారిన పడేవి. అలాంటి పరిస్థితుల్లో నేడు తుఫాన్ కంటే ముందే పంటలు పండిస్తున్నారు. నీటి భద్రత ద్వారా ముందుకు పోతున్నాం. రిజర్వాయర్లు, చెరువుల్లో ఉన్న నీటిలో 65 శాతం ఖరీఫ్‌కు వాడాం. రబీలో వాడినా ఇప్పటికీ సమృద్ధి నీళ్లు అందుబాటులో ఉన్నాయంటే కూటమి ప్రభుత్వం ముందు చూపే కారణం. ఇకపై మే 15న నారుమళ్లు పోసుకుని వర్షపు నీటితోనే ఖరీఫ్ పూర్తి చేసుకోవాలి. అప్పుడు ఖరీఫ్ నీటిని రబీలో కూడా వాడుకోవచ్చు.

## గల్ఫ్ దేశాలపై దాడులను ఖండిస్తున్నాం

**చర్చల ద్వారానే సంక్షోభానికి పరిష్కారం**
**ఇరాన్ మిత్రదేశం చైనా అనూహ్య స్పందన**

**న్యూఢిల్లీ, మార్చి 13: మీడియా టుడే**
పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇరాన్ మిత్రదేశం చైనా నుంచి అనూహ్య స్పందన వచ్చింది. గల్ఫ్ దేశాలపై దాడులను వ్యతిరేకిస్తున్నట్లు, పౌరులు, సైనికేతర లక్ష్యాలపై విచక్షణారహిత దాడులను ఖండిస్తున్నట్లు డ్రాగన్ దేశం పేర్కొంది. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ.. గల్ఫ్ ప్రాంత దేశాలపై దాడులకు చైనా మద్దతివ్వదన్నారు. సైనిక చర్యలను తక్షణమే నిలిపివేయడం, ఘర్షణలు





మరింత వ్యాప్తి చెందకుండా నివారించడం ప్రస్తుతం అత్యవసర ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సంక్షోభానికి చర్చలు, సంప్రదింపులే ఏకైక ఆచరణీయమైన పరిష్కార మార్గమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాలు, అంతర్జాతీయ సంబంధాల విషయంలో ప్రాథమిక నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ ఇటీవల గల్ఫ్ రీజియన్‌లోని పలు దేశాల నేతలతో మాట్లాడారని తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గించాలని, శత్రుత్వానికి ముగింపు పలకాలని కోరినట్లు వెల్లడించారు. ఘర్షణ ప్రారంభం నుంచే కాల్పుల విరమణకు, రాజకీయ పరిష్కారానికి పిలుపునిచ్చినట్లు చైనా పునరుద్ఘాటించింది. పశ్చిమాసియా వ్యవహారాలపై చైనా ప్రభుత్వ ప్రత్యేక రాయబారి ప్రస్తుతం ఆ రీజియన్‌లో ఉన్నారని, ఇరుపక్షాల మధ్య చర్చలను ప్రోత్సహించే లక్ష్యంతో దౌత్య ప్రయత్నాలు చేస్తున్నట్లు గువో జియాకున్ చెప్పారు. 'ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శాశ్వత సభ్య దేశంగా, పశ్చిమాసియా దేశాల స్నేహితుడిగా చైనా ఎల్లప్పుడూ శాంతిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటుంది' అని పేర్కొన్నారు. అయితే ఇదే సమయంలో పొరుగు దేశాలపై ఇరాన్ దాడులను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో చేసిన తీర్మానంపై ఓటింగ్‌కు చైనా దూరంగా ఉండడం గమనార్హం.

## శశికళ కొత్త పార్టీ ప్రారంభం

**పార్టీ పేరు ఏపీఎంఎంకే... గుర్తు కొబ్బరి చెట్లు**

**చెన్నై, మార్చి 13 మీడియా టుడే**





తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరో పార్టీ ఆవిష్కృతమైంది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కొత్తగా స్థాపించిన పార్టీ పేరును 'ఆలిండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' (ఏపీఎంఎంకే)గా ప్రకటించారు. నాలుగు కొబ్బరి చెట్లతో కూడిన పార్టీ చిహ్నాన్ని కూడా ప్రదర్శించారు. స్థానిక పోయట?సగార్డెన్‌లోని తన నివాసంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. పార్టీ గుర్తుకు ఎన్నికల సంఘం అనుమతి కూడా ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ.. తమ పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిల్లో పోటీ చేస్తుందని, అన్నాడీఎంకేలోని అసమ్మతివాదులతో కలిసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. డీఎంకేని అధికారం నుంచి దించివేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధిలేని డీఎంకే, అన్నాడీఎంకేల గురించి ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామని వివరించారు.

### పేదరికంతో మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబానికి కన్నా

# సహకారంతో కుట్టు మిషన్ అందజేత



వలిగొండ మార్చి 13 మీడియా టుడే

ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్సము స్వామి గౌడ్ తండ్రి సత్తయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.ఇతడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.వారి కుటుంబ పరిస్థితిని స్థానిక గౌడ సంఘం నాయకులు మరియు కల్లు గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి పల్సం స్వామి విజ్ఞప్తి మేరకు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మరియు జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారిని. వారి ప్రతినిధి నాతి గణేష్ ని సహకరించాలని కోరడంతో వారు పల్సం స్వామి గౌడ్ కుటుంబ పోషణ కోసం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కుట్టుమిషన్ ను శుక్రవారం వారి గ్రామానికి వెళ్లి వారి ఇంటి వద్ద అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు.సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు గోకారం మాజీ సర్పంచ్ మద్దెల రాజయ్య స్థానిక సొసైటీ అధ్యక్షులు పల్సము.మచ్చ గిరి.వలిగొండ మండల ఉపాధ్యక్షులు సొసైటీ అధ్యక్షులు కొండూరు అంజయ్య మండల సోషల్ మీడియా బాధ్యులు జువ్వగాని శ్రీకాంత్ గ్రామ గీత కార్మికులూ పలుసం బిక్షపతి నోముల నరేందర్ పలుసం మత్స్యగిరి పలుసం రవి నోముల బిక్షపతి గీత కార్మికులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అంతా సంసిద్ధం

( మీడియా టుడే గరిడేపల్లి )

కేజీబీవీ గరిడేపల్లి , జడ్.పి.హెచ్.ఎస్ గరిడేపల్లి సెంటర్లను మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ సందర్శించినైనది, మార్చ్,14 నుండి ఏప్రిల్,15 వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ జడ్.పి.హెచ్.ఎస్ గరిడేపల్లి 30008, (130) కేజీబీవీ గరిడేపల్లి 30009, (107)రెండు సెంటర్ల విద్యార్థులకు పరీక్ష రాస్తున్నారు,రెండు సెంటర్లో సిఎస్ (2) డిఓ(02) ఇన్విజిలేటర్స్ (15)ఇతర సిబ్బంది ,మౌలిక సదుపాయాలు పరిశీలించడం జరిగింది కేజీబీవీ,గరిడేపల్లి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి గా చదవి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించడం జరిగింది,పాఠశాల విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయడంజరిగింది, ఈ సందర్భంగా కేజీబీ పాఠశాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారు విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు పరిశీలించారు, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించినైనది ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించటం



జరిగింది.ఈ కార్యక్రమంలో రెండు సెంటర్ల సిఎస్లు టి .రవీందర్ రెడ్డి, లింగయ్య డివో లు ఆర్ సత్యనారాయణ, శ్రీరామ్ రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ శైలజ , జె.సాయిలు సీ ఆర్పీ,రాతికింది రామకృష్ణ, ఉపాధ్యాయునీలు. ఆయా పాఠశాలల టీచర్స్ , విద్యార్థులు మధ్యాహ్న భోజన ఏజెన్సీవారు ఈటిసి పాల్గొన్నారు.

# సిసి రోడ్ల ప్రారంభోత్సవం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి**

**సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి**

( మీడియా టుడే గరిడేపల్లి )

మండల పరిధిలోనికొండాయిగూడెం గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి మరియు కొండాయిగూడెం గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు



ప్రారంభించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ శిరీష మోహన్ రెడ్డి మరియు వార్డ్ మెంబర్లు అంబటి మోహన్ రెడ్డి దొంగరి సునీత శోభన్ బాబు కందుల నాగిరెడ్డి కందుల వీరారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నే దామోదర్ రెడ్డి మరియు కుందూరు వీరారెడ్డి కుందూరు వెంకటరెడ్డి మరియు కేతిరెడ్డి గోపిరెడ్డి కర్నే ప్రతాపరెడ్డి ఉపేంద్ర చారి కందుల ప్రభాకర్ రెడ్డి వీరారెడ్డి పంచాయతీ సెక్రెటరీ రాము గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చట్టసభల్లో రాజకీయ విలువలను పెంపొందించిన ఓంకార్

### మార్చి 17 చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 13,మీడియా టుడే.

ప్రస్తుత యుద్ధోన్మాద, మతోన్మాద, అవినీతి మరియు ప్రలోభాల రాజకీయాల మధ్య ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు చట్టసభల్లో కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ పోషించిన పాత్ర ఎంతో ఆదర్శనీయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. కామ్రేడ్ ఓంకార్ చట్టసభలలో చేసిన సేవలను స్మరించుకుంటూ మార్చి 17న హైదరాబాద్ రవీంద్రభారతిలో "చట్టసభల్లో ఓంకార్ పాత్ర" అనే అంశంపై ప్రత్యేక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) -- ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ కన్నం వెంకన్న అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, ఓట్లు, సీట్లు, అధికారమే లక్ష్యంగా రాజకీయ విలువలను దెబ్బతీస్తున్న ప్రస్తుత రాజకీయ ధోరణులను ఖండిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీవితాన్ని అంకితం చేసిన మార్క్సిస్టు మహానేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా ఆయన జీవిత చరిత్రను, చట్టసభల్లో పోషించిన పాత్రను స్మరించుకునేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికార, ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు మరియు పలు సామాజిక సంఘాల ప్రముఖ నాయకత్వాన్ని ఆహ్వానించినట్లు వెల్లడించారు. సభను జయప్రదం చేయడానికి పార్టీ శ్రేణులు విస్తృతంగా సమీకరణ జరపాలని సూచించారు.వర్గ, సామాజిక మరియు ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేసి, నీతి నిజాయితీ ఆధారిత ప్రత్యామ్నాయ రాజకీయాలను బలోపేతం చేయడానికి కామ్రేడ్ ఓంకార్ అనుసరించిన విధానాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ పీఓ బి. రాహుల్

### నూరు శాతం ఫలితాలతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్ష.

**భద్రాచలం,మార్చి 13(మీడియా టుడే):**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి గిరిజన విద్యార్థులు ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కోరారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన మైలురాయని, కాబట్టి ప్రణాళికాబద్ధంగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 56 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతిగృహాలు, 12 గురుకులాలు, 3 బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు కలిపి మొత్తం 92 విద్యాసంస్థల్లో 3628 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. వీరిలో 1689 మంది బాలురు, 1939 మంది బాలికలు ఉన్నారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## జడ్‌పిహెచ్ఎస్ గరిడేపల్లి లో అథ్లెట్ శారీరక సామర్థ్యాలను కొలిచే పరీక్ష

( మీడియా టుడే గరిడేపల్లి )

గరిడేపల్లి మండల స్థాయిలో ( ఎంఈఓ ) మండల విద్యాధికారి ఆద్వర్యంలో తేది: 17-03-2026 (మంగళవారం )న ఉదయం :9గంటలకు జడ్పీహెచ్ఎస్, గరిడేపల్లి నందుఈ క్రింద చూపిన 09 మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరిచిన 10 బాలురు 10 బాలికలను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరిగే ఎంపికకు పంపడం జరుగుతుంది.1). ఎత్తు2) బరువు3). 30 మీటర్లు ఎగిరే ప్రారంభం 4). స్టాండింగ్ బోర్డ్ జంప్ 5). 800 మీటర్ల పరుగు6). 6x10 మీటర్ల షటిల్ రన్ 7). మెడిసిన్ బాల్ పుట్ 8). నిలువు జంప్9). పిక్సెబులిటీ టెస్ట్ మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలకు జిల్లా స్థాయి లో తేది: 28-03-2026 నుండి తేది: 01-04-2026 లోపు జిల్లా స్థాయి లో పైన చూపిన 09 మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరిచిన 10 బాలురు 10 బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపబడును.నియమ నిబంధనలు 1.వయసునాల్గోవ తరగతి విద్యార్థులు 8 నుండి 9 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి( తేది: 01-09 2017 నుండి తేది: 31-08-2018 మధ్య జన్మించిన వారై ఉండాలి )సర్టిఫికెట్లు1). స్టడీ సర్టిఫికేట్ ( ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుండి ).2). జనన ధృవికరణ పత్రం 3). ప్రస్తుతం దిగిన 05 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు.4). ఆధార్ కార్డు.5). కుల ధృవికరణ పత్రంకావున గరిడేపల్లి మండలం లోని ఆసక్తి గల బాలబాలికలు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ లో 4 వ తరగతి ప్రవేశం కొరకు http://tgss.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా కోరనైనది ,మరింత సమాచారం కొరకు ఫిజికల్ డైరెక్టర్ బి. హుస్సేన్ ఎస్ఏ (పీడీ ) ని (9701994131) సంప్రదించగలరు,

# గృహనిర్బంధాలు ఆపండి

### ప్రజల నివాస హక్కులను గౌరవించండి

ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నగరంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు సంబంధించిన సవివర ప్రాజెక్టు నివేదిక ప్రజంటేషన్ విడుదల చేస్తున్న నేపథ్యంలో మా సంస్థ నగర కమిటి ఉపాధ్యక్షుడు, మూసీ మరియు బస్తీ ప్రజల హక్కుల కోసం పనిచేస్తున్న సయ్యద్ బిలాల్ పై గృహనిర్భందం విధించటాన్ని మా సంస్థ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ రోజు విడుదల చేయబోయే నివేదికను పౌరలందరికీ అందుబాటులో ఉంచాలని, అసలు ఈ మూసీ ప్రాజెక్టు ఆవశ్యకతపై నగర ప్రజల అభిప్రాయం తీసుకోవాలని మాతో పాటు, ఇతర అనేక సామాజిక సంస్థలు, కార్యకర్తలు, మేధావులు, ప్రభుత్వాన్ని ఈ ప్రాజెక్టు ప్రతిపాదన దశ నుండే అడుగుతున్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిరాశ్రయులను చేయవద్దని, ఆ ప్రాజెక్ట్ ను విరమించుకోమని ప్రముఖ సామాజిక కార్యకర్త మేధా పాట్కర్ గారు ముఖ్య మంత్రికి లేఖ కూడా రాసింది. మానవ హక్కుల వేదికకు గానీ, ఇతర సంస్థలకు గానీ ప్రభుత్వం మూసీనదిని శుభ్రం చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. తప్పకుండా చేయాలని కూడా కోరుతున్నాం. నిబంధనల మేరకు నిర్మించుకున్న ఇళ్ళ నుండి ప్రజలను ఖాళీ చేయించటం, మూసీ ఒడ్డుపై ఎంతో కాలంగా నివసిస్తున్న ప్రజల ఆవాసాలను పునరావాసం కల్పించకుండా తొలగించడాన్ని మాత్రమే మేము వ్యతిరేకిస్తున్నాము.

**ప్రజాస్వామ్యబద్ధంగా భిన్నాభిప్రాయం తెలపడాన్ని కూడా ప్రభుత్వం సహించకపోతే అది నిరంకుశత్వం అనక తప్పదు.**

మా కార్యకర్త సయ్యద్ బిలాల్ మరియు ఇతర సామాజిక కార్యకర్తలపై గృహ నిర్బంధం లాంటి విధానాలకు పాల్పడకుండా, ప్రజల, సామాజిక కార్యకర్తల, మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ, సామాన్య ప్రజల నివాస హక్కులను గౌరవిస్తూ మూసీ నదిని శుభ్రం చేసే ప్రాజెక్ట్ ను చేపట్టాలని, గాంధీ సరోవర్ ను ఇదివరకే ఉన్న బాపు ఘాట్ ప్రాంగణంకు పరిమితమై మాత్రమే నిర్మించాలని మా సంస్థ డిమాండ్ చేస్తున్నది.ఐతీ. తిరుపతయ్యరాష్ట్ర ప్రధాన కార్యదర్శిూ. జీవన్ కుమార్ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులువీ. సురేష్ బాబు హైదరాబాద్ యూనిట్ – అధ్యక్షులు సంజీవ్హైదరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి

# 1993-94 పూర్వ విద్యార్థులు టేబుల్ గ్లాస్ కుర్చీలు బహూకరణ



( మీడియా టుడే గరిడేపల్లి )

గరిడేపల్లి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువు, నందు 1993-94 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 13-03-2026 శుక్రవారం రోజున పాఠశాలకు 30 వేల రూపాయల విలువ కల ప్రధానోపాధ్యాయులటేబుల్ ,గ్లాస్ , కుర్చీలను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు, పూర్వ విద్యార్థులు వరగాని వెంకటేశ్వర్లు , బచ్చలకూరి నాగయ్య, బి .వెంకటేశ్వర్లు, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. విజయభాస్కర్, పి. ఆంజనేయులు, ఎన్. జ్యోతి, ఎన్. ప్రవీణ్, పి. శ్రీనివాస్, బి. సైదులు, కే. సంతోష్, బి. సత్యనారాయణ రెడ్డి, కే. జానకి రామ్ రెడ్డి, కే. నాగిరెడ్డి, జే. సురేందర్, కే. సత్యనారాయణ, ఆర్. సోమయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, జె .రవి, డి.వెంకట్ రెడ్డి, ఎన్ .జగన్, సిహెచ్. పుష్పలత, సిహెచ్. విజయ్ కుమారి, బి. నాగయ్య, బి. సైదిరెడ్డి, సిహెచ్. జ్యోతి, జి .ఎల్లయ్య, జి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత.**



**మణుగూరు ,మార్చి13(మీడియా టుడే):**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు మణుగూరులో ఘనంగా నిర్వహించారు.మణుగూరు హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత ఆధ్వర్యంలో సింగరేణి మహిళా ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. సమాజంలో మహిళలకు ప్రాధాన్యం పెంచేందుకు, వారి హక్కుల పరిరక్షణ కోసం ఆమె నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమెకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు సింగరేణి మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు

**గరిడేపల్లి మండలప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిక్షం గౌడ్**

( మీడియా టుడే గరిడేపల్లి )



నూరు శాతం ఫలితాలతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాయాలని.పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన మైలురాయని, కాబట్టి ప్రణాళికాబద్ధంగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని,గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిక్షం గౌడ్ అన్నారు.

## ఖానాపూర్ మండలంలో ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాల ఏర్పాట్లపై ఎంఈఓ చరణ్ సింగ్ తనిఖీ



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 13,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలంలో జరగనున్న ఎస్ఎస్సి (పదో తరగతి) పరీక్షల ఏర్పాట్లను మండల విద్యాశాఖ అధికారి (వీజూా) చరణ్ సింగ్ ఐనపల్లి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ మోడల్ స్కూల్ సహా పాఠశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణకు తీసుకున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎస్ఎస్సి పరీక్షా కేంద్రంగా ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్ సెంటర్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లను సిబ్బందితో సమీక్షించారు.ఖానాపూర్ మండలంలో మొత్తం 271 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. అందులో ఖానాపూర్ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 221 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మిగిలిన 50 మంది విద్యార్థులు అశోకనగర్ మరియు దబీర్పేట పాఠశాలలకు చెందినవారు కాగా, వారు నర్సంపేటలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు హాజరు కానున్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు ఎంఈఓ చరణ్ సింగ్ తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.



# శ్రీరామనవమి నాడు భద్రగిరి మార్ట్ ప్రారంభం

**ఐటీడీఏ పీఓ బి. రాహుల్ - గిరిజన ఉత్పత్తులు, సేంద్రియ వస్తువులకు ప్రాధాన్యం**

**దళారులు లేకుండా గిరిజన రైతుల నుండి నేరుగా కొనుగోలు**

**గిరిజన మహిళలు, రైతులకు ఆర్థిక సహకారం లక్ష్యం**



**భద్రాచలం,మార్చి 13(మీడియా టుడే):**
సహజ సిద్ధమైన గిరిజన ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రస్తుత గిరి బజారును “భద్రగిరి మార్ట్”గా రూపకల్పన చేసి ఈనెల శ్రీరామనవమి పండుగ రోజున ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో భద్రగిరి మార్ట్ కోసం నిత్యావసర వస్తువుల సేకరణకు నియమితులైన అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ వారీగా ఎస్‌హెచ్‌జి మహిళలు తయారు చేస్తున్న సహజ సిద్ధమైన ఉత్పత్తులు, గిరిజన రైతుల నుండి సేకరించాల్సిన బియ్యం, పప్పుధాన్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మార్ట్‌కు సేకరించే ప్రతి ఉత్పత్తి నాణ్యమైనదిగా, మన్నికైనదిగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తేనె, మిల్లెట్ బిస్కెట్లు, పప్పుధాన్యాలు, వివిధ రకాల బియ్యం తదితర గృహ వినియోగ వస్తువులు సేంద్రియ పద్ధతిలో ఉత్పత్తి చేసినవే ఉండాలని తెలిపారు. 88 ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాలు తయారు చేసే గిరి ఉత్పత్తులు, అడవి ఫలాలను ప్రాచుర్యంలోకి తీసుకువచ్చి వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించే బాధ్యత మనపై ఉందన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ ఏడి, డీఈవో, ఏఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. భద్రాచలంలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్‌కు వ్యవసాయ శాఖ సహకారం అవసరమని తెలిపారు. గిరిజన రైతులు సేంద్రియ పద్ధతిలో పండించే పంటలను మధ్య దళారుల ద్వారా కాకుండా నేరుగా మార్ట్‌కు అమ్మేలా చూడాలని సూచించారు.అలాగే డైరీ ఉత్పత్తులైన ఆవు నెయ్యి, గేదె నెయ్యి, నాటు కోడిగుడ్లను కూడా నాణ్యత ప్రమాణాలతో స్వీకరిస్తామని తెలిపారు. సంబంధిత వివరాలను సోమవారం నాటికి ఐటీడీఏ ఉద్యానవన అధికారికి అందించాలని ఆదేశించారు.గిరిజన ఎస్‌హెచ్‌జి మహిళలు, రైతులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ఏర్పాటు చేస్తున్న భద్రగిరి మార్ట్‌కు అన్ని శాఖల సహకారం అవసరమని బి. రాహుల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏసీఎంవో రమేష్, పి వి టి జి అధికారి గనియ, డిఎం జిసి సమ్మయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలి”

**-జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ మధు సూదన్**



**మీడియా టుడే జగిత్యాల రూరల్ మార్చి 13 సట్టా రాజశేఖర్ రిపోర్టర్**
జగిత్యాల జిల్లామార్చి 9 నుంచి 15 వరకు “డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలు” నిర్వహిస్తున్న తరుణంలో శుక్రవారం మల్యాల మండల పరిధిలోని మానాల గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ మాట్లాడుతూ రోజు రోజుకూ వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోవు రోజుల్లో నగదు రహిత, క్యూ ఆర్ కోడ్ మరియు డిజిటల్ లావాదేవీల ద్వారానే చెల్లింపులు అధికమవబోతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ వాటి పట్ల కలిగి ఉండాలని, ఎవరికైనా డిజిటల్ చెల్లింపులు చేసే ముందు ఒకటికి రెండు సార్లు సరి చూసుకుని చేయాలని సూచించారు. గూగుల్ పే, పేటిఎం వంటి సేవల ద్వారా కలిగే ప్రయోజనాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని, ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. యూబీఐ మల్యాల శాఖ మేనేజర్ జహీర్ పాషా,ఎపీఓ శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉన్నప్పుడే ఆర్థికాభివృద్ధి సాధించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, అర్హులైన వారందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యురాలు తడగొండ సునంద ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం నమోదు చేయించుకుంది దురదృష్టవశాత్తు ఈమధ్య కాలంలో మరణించగా పథకం ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల భీమా చెక్కుని నామినిగా ఉన్న తన కుమారుడు విజేందర్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచి పాపారావు,సెర్ప్ సిసి మల్లేశం, సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్, పాలకమండలి మరీయు మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**మణుగూరు ,మార్చి13(మీడియా టుడే):**
మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెరుకుపల్లి ఉపేందర్‌రావు అధ్యక్షతన కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బీరం సుధాకర్ రెడ్డి, శాలివాహన మండల అధ్యక్షుడు దామర కుమారస్వామి,శాలివాహన సంఘం పెద్దలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా దినోత్సవ జ్ఞాపకాన్ని ఏర్పాటు చేసి మహిళలను గౌరవించాలని సందేశాన్ని అందించారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో బీరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 14వ శతాబ్దంలోనే కవయిత్రి మొల్ల తెలుగు భాషలో రామాయణాన్ని సాధారణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో రచించడం గొప్ప విషయమన్నారు. సంస్కృతంలో ఉన్న వేలాది పద్యాల రామాయణ సారాన్ని తక్కువ పద్యాల్లో సులభంగా అందించడంతో ఆమె ప్రత్యేక స్థానం సంపాదించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు.మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ



అధ్యక్షుడు ఇండ్ల లక్ష్మణ్ మాట్లాడుతూ మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ కోసం సంస్థ పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు, మహిళలు ,స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మెడికల్ క్యాంపు



( మీడియా టుడే గరిడేపల్లి )
ఈరోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆర్ బి ఎస్ కే టీం ఆధ్వర్యంలో కేజీబీవీ నందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపు ను ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ గారు మాట్లాడుతూ ఈరోజు విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మరియు అదేవిధంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ముఖ్యంగా రేపటి నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున పదవ తరగతి విద్యార్థినిలకు 14416 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షల గురించి భయపడకుండా విద్యార్థులు మానసికంగా కృంగిపోకుండా ధైర్యంతో పరీక్షలు రాయాలన్నారు.ఎవరికైనా భయము, ఆందోళన అనిపిస్తే 14416కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓఛత్రు నాయక్ , ఆర్,బి,ఎస్,కే టీం డాక్టర్లు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ధర్మతేజ సూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్, ఎస్.ఓ. శైలజ,ఫార్మసిస్ట్ నాగరాజు ఏఎన్ఎం వరలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఘనంగా ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,"ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ:"ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు."మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ. 99 నుంచి ప్రారంభమై రూ. 1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9-10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు సొంతింటి కల సాకారం

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**హన్మకొండ జిల్లా, బ్యూరో మర్చి 13,మీడియా టుడే.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహానికి శుక్రవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. తరాలపల్లి గ్రామానికి చెందిన సింగారపు అరుణ - వెంకటేష్ దంపతులు ప్రభుత్వం నుంచి అందిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ఇంటిని సందర్శించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అరుణ- వెంకటేష్ దంపతులకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పేరుతో పేదలకు హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడానికి చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కర్ర హరీష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి బషీర్, డివిజన్ నాయకులు నర్మెట్ట వెంకటరమణ గౌడ్, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, నీలం రజినీ, గుర్రం జ్యోతి, బస్కే ప్రణయ్, కృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మౌళిక వసతుల పనులకు శ్రీకారం

**-భూదాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు**

**-లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం లక్ష్యం**

**-మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌళిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ





పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభిం చనున్నట్లు హామీ ఇచ్చారు. మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌళిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

# మాజీ సింగరేణి కార్మికుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**మణుగూరు ,మార్చి13(మీడియా టుడే):**

మణుగూరుకు చెందిన మాజీ సింగరేణి కార్మికుడు బోళ్ల సత్యనారాయణ తన కుమారుడు బోళ్ల వెంకటేష్ (సింగరేణి కార్మికుడు) తమను ఇంటి నుంచి బయటకు పంపించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాము అద్దె ఇంట్లో నివసిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ యోగక్షేమాలను పట్టించుకోవడం లేదని, కోడలు మౌనిక కూడా మాటలతో ఇబ్బందులకు గురిచేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గురిజాల గోపి ఆదేశాల మేరకు గురిజాల వరలక్ష్మి, గురిజాల సందీప్ స్థానిక రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో బోళ్ల సత్యనారాయణ దంపతులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, సౌజన్య డాకూరి, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**34 కేంద్రాల్లో ఏర్పాట్లు**

**పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి**

**హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 13**

: నెడు 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ (బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**144 సెక్షన్ అమలు..**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

**పర్యవేక్షణకు బృందాలు..**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయానికంటే ముందే చేరుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్, తెలిపారు

# వలస గుత్తికోయ గ్రామాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**ఎస్పీ రోహిత్ రాజు - వలస గుత్తికోయ గ్రామాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం**

**- సోలార్ వీధి దీపాల ఏర్పాటు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి13(మీడియా టుడే):** వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ,వలస ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వలస గుత్తికోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి, అశ్వాపురంపాడు గ్రామాలలో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో సోలార్ వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 70 కుటుంబాలకు చెందిన 300 మంది ఆదివాసీలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వలస గుత్తికోయ గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కోసం పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలు అందించేందుకు వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో మహిళలకు చీరలు, నిత్యావసర సరుకులు, యువతకు టీ-షర్టు, వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్, సోలార్ స్టడీ ల్యాంపులు పంపిణీ చేశారు. గ్రామాల్లో సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామాల్లో సేవలందించిన వైద్య బృందాన్ని ఎస్పీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు సురేష్,,పి.వి.ఎన్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల కంటి వెలుగుకై భూక్య జంపన్న సేవలు

**- ఉచిత మెగా వైద్య శిబిరాలతో వేల మందికి చూపు**



**ములుగు జిల్లా బ్యూరో మర్చి 13,మీడియా టుడే.**

తాడ్వాయి,మండలం లో పేద ప్రజలకు కంటి ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న చేపడుతున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన తాజా శిబిరంలో ఎంపికైన పలువురు రోగులు హైదరాబాద్‌లో విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసుకుని శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా జంపన్న ఆపరేషన్ చేయించుకుని తిరిగి వచ్చిన రోగులను ఆత్మీయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తమకు తిరిగి చూపు రావడంతో రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ జంపన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ఈనెల 11వ తేదీన తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురిని గుర్తించి, వారిని హైదరాబాద్‌కు తరలించి నిపుణులైన వైద్యుల ద్వారా ఆపరేషన్లు నిర్వహించారు. అన్ని ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాక రోగులు తిరిగి తమ గ్రామాలకు చేరుకోవడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇప్పటివరకు 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా సుమారు 16 వేల మందికి పైగా బీపీ, షుగర్ మరియు కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు.అదేవిధంగా కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలను గుర్తించి ఇప్పటివరకు 3,284 మందికి పైగా విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించామని వెల్లడించారు. పేదలు కంటి చికిత్స కోసం నగరాలకు వెళ్లి భారీ ఖర్చులు చేయాల్సిన అవసరం లేకుండా ఈ శిబిరాలు ఎంతోఉపయోగపడుతున్నాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తూ కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న పేదలకు సేవలు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని జంపన్న స్పష్టం చేశారు.జంపన్న చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు మరియు వివిధ సంఘాల నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

# రంజాన్ సందర్భంగా సైలని బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**- ముస్లింలతో కలిసి ప్రార్థించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 13,మీడియా టుడే.**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శుక్రవారం దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి దర్గాలో ప్రార్థనలు చేస్తూ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు.దర్గాకు చేరుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి ముస్లిం మత పెద్దలు, గ్రామ పెద్దలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన దర్గాలో చాదర్ సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ముస్లిం సోదరులతో ముచ్చటిస్తూ వారి సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, దానం, సహనం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రంజాన్ మాసం సమాజంలో సర్వమత సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటారని చెప్పారు.ప్రతి మతం మనుషుల్లో మంచితనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉంటుందని, సమాజంలో శాంతి, సౌహార్ద్రం నెలకొనాలని కోరుతూ అందరూ పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో జీవించాలని ఎమ్మెల్యే సూచించారు. పరకాల నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించడం ఆనందంగా ఉందని తెలిపారు.ముస్లిం సోదరుల పట్ల తనకు ఎప్పటికీ ప్రత్యేక గౌరవం, ప్రేమాభిమానాలు ఉంటాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. వారి పండుగల సమయంలో ఎల్లప్పుడూ తాను భాగస్వామి అవుతానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూపర్ లగ్జరీ బస్సుల సమయాల్లో మార్పులు

**మణుగూరు ,మార్చి13(మీడియా టుడే):**



మణుగూరు నుండి హైదరాబాద్‌కు నడిచే సూపర్ లగ్జరీ బస్సుల సమయాల్లో మార్పులు చేసినట్లు ఆర్టీసీ డీఎం తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగా పలు సర్వీసులను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మణుగూరు నుండి హైదరాబాద్‌కు బయలుదేరే సూపర్ లగ్జరీ బస్సుల సమయాలు ఉదయం 3.30, 5.50, 6.45, 7.15, 8.20, 9.30, 10.15, 11.00 గంటలకు ఉన్నాయి. మధ్యాహ్నం 12.45, 2.15 గంటలకు కూడా బస్సులు నడుస్తాయి. అలాగే సాయంత్రం 3.30, 6.45 గంటలకు, రాత్రి 8.00 (పివి కాలనీ వయా), 8.50 (లహరి), 9.45, 10.45 గంటలకు చివరి బస్సు బయలుదేరుతుందని,అలాగే హైదరాబాద్ నుండి మణుగూరుకు బయలుదేరే బస్సుల సమయాలు తెల్లవారుజామున 1.30, 3.00, 4.00, 5.30 గంటలకు ఉండగా, ఉదయం 9.55, 10.20 గంటలకు బస్సులు నడుస్తాయి. మధ్యాహ్నం 1.20 గంటలకు, సాయంత్రం 5.45, 6.45 గంటలకు, రాత్రి 8.10, 8.45, 9.30, 10.15, 10.40, 11.50 గంటలకు బస్సులు బయలుదేరుతాయని తెలిపారు.ప్రయాణికులు ఈ కొత్త సమయాలను సద్వినియోగం చేసుకొని తమ గమ్యస్థానాలకు సౌకర్యవంతంగా చేరుకోవాలని డీఎం కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం.**

**గడువు ముగిసిన మందులు రోగులకు ఇవ్వొద్దని ఆదేశాలు**

**ఆసుపత్రి పరిశుభ్రత, వైద్య సేవల మెరుగుపై ప్రత్యేక దృష్టి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి13(మీడియా టుడే):** కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, మందుల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఔషధాల నిల్వ గదిని సందర్శించి మందుల స్టాక్‌ను తనిఖీ చేశారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను పరిశీలించి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం అవుట్ పేషంట్ (ఓపీ) విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు వచ్చే ఓపీ రోగుల సంఖ్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఓపీ విభాగంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్‌సీఓ డాక్టర్ చైతన్య, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**పోషకాహారం అందించాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 13**

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు? రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి.. గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# మినీ ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**మణుగూరు ,మార్చి13(మీడియా టుడే):**



మణుగూరు పట్టణంలో నాయుడు కుంట మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు బోశెట్టి రవిప్రసాద్, పట్టణ యూత్ అధ్యక్షుడు గుర్రం సృజన్ ఆధ్వర్యంలో యువజన నాయకులు పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రయత్నాలతో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ,అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ద్వారా మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సుమారు 70 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా నాయుడు కుంట మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని ,ప్రజలకు ఉపయోగపడే ఈ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.లేకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు జక్కం రంజిత్, ఆవుల శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు సొంత భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**-బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ డిమాండ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 13 :** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి విద్యా రంగం కీలకమని పేర్కొంటూ, మొత్తం బడ్జెట్‌లో కనీసం 30 శాతం నిధులను విద్యాశాఖకు కేటాయించాలని డిమాండ్ చేశారు.విద్యాభివృద్ధి ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ముందుకు రావడానికి ప్రభుత్వ పథకాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆశాకిరణంగా మారాయని, అయితే రాష్ట్రంలో ఇప్పటికీ అనేక గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థులు చదువుకు అనుకూలమైన వాతావరణం లేక ఇబ్బందులు పడుతున్నారని, భద్రతా పరంగా కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకుల పాఠశాలలకు స్వంత భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గురుకుల పాఠశాలకు ఆధునిక తరగతి గదులు, సురక్షితమైన హాస్టల్ భవనాలు, పరిశుభ్రమైన భోజనశాలలు, తాగునీటి సదుపాయం, సరిపడిన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం లైబ్రరీలు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేసి నాణ్యమైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి పెట్టి హాస్టల్‌లలో మంచి ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అలాగే ఉన్నత విద్యలో చదువుతున్న బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను మరింత విస్తరించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి, మంచి ఉపాధ్యాయులను నియమిస్తే ప్రభుత్వ విద్యపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందని, రాబోయే బడ్జెట్‌లో విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ తరపున పంజాల రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# ఉగాది వేడుకలకు స్థానిక పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 13 :** ఉగాది పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ పాలకవర్గం తెలిపింది. ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా భారీగా భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు రావడంతో ఆలయాన్ని శుభ్రపరిచి సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొంది. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తుల కోసం ప్రత్యేక పందిళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది.పట్టణంలోని 15కు పైగా కుల సంఘాల ప్రతినిధులతో ఏర్పడిన కమిటీ ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా సుమారు రూ.20 లక్షల నిధులు సమకూర్చుకుని ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపింది.పోచమ్మ దేవాలయానికి కొత్త కమిటీ ఏర్పాటైందని కొందరు ప్రకటించుకోవడాన్ని కమిటీ ఖండించింది. పట్టణంలోని అన్ని కుల సంఘాలు కలిసి సమావేశమై అధికారికంగా కొత్త కమిటీని నియమించే వరకు ప్రస్తుత కమిటీ ఆధ్వర్యంలోనే ఆలయ కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.పాలకవర్గం వివరాలు:గౌరవ అధ్యక్షుడు – కొలిపాక రమేష్ (చిన్న)చైర్మన్– భూమ్ సాయి కృష్ణ (చంటి)వైస్ చైర్మన్– నడిగొట్టు రమేష్‌డైరెక్టర్లు: అపరాధ రాములు, గాలిబ్ రాములు, సొల్లు మోహన్ రాజ్, తొర్రి అశోక్, పంజాల శ్రీనివాస్, పప్పు రాదమ్మ, గోస్కుల లక్ష్మీ, గోస్కుల మల్లమ్మ, మోతె రవి, బోరగాల సురేష్.

# గుగులోతు వాలిని పరామర్శించిన సర్పంచ్ అరుణ రమేష్ నాయక్

**( మీడియా టుడే గరిడేపల్లి)**



గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా కార్యకర్త అయిన శ్రీమతి గుగులోతు వాలి భర్త బాలు గారి మోకాల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని తేలుసుకోని వారిని పరామర్శించడానికి గారకుంట తండా సర్పంచ్ బాణావతు అరుణ-రమేష్ నాయక్, ఉపసర్పంచ్ గుగులోతు గౌతమి-సుధాకర్ నాయక్ వార్డు సభ్యులు బాణావతు జలెందర్, గ్రామ పెద్దలు బాణావతు మీసాలసైదా, వెంకటేష్ బోద్య,దీప్లా వెంకటేష్, అమృ నాగు, దొర్జి నాగు,రాజు నాయక్,హేమ్లా నాయక్, బాలు నాయక్ లు తదితరులు కలిసి పండ్లు మరియు బ్రెడ్ వాలి బాయి గారికి అందజేసి పరామర్శించడం జరిగింది.వారు తోందరగా వాలి బాయి కోలుకోవాలని కోరుకున్నారు.

# తిమ్మాపూర్ మండల పరిధిలో చైన్ స్నాచింగ్ కేసు

## ఐదుగురు నిందితుల అరెస్ట్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , మార్చి 13 :** తిమ్మాపూర్ మండల పరిధిలో సంచలనం సృష్టించిన ఆర్ఎంపి వైద్యుడిపై దాడి, చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కారు, బంగారు గొలుసు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.

**వివరాలు:**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య ఆర్ఎంపిగా పనిచేస్తున్నారు. నిందితుల్లో నలుగురు స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాగా, ఒకరు పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు. వీళ్లు జల్సాలకు అలవాటు పడి, గతంలో అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజీకి సంబంధించి యజమానికి చెల్లించాల్సిన 40,000 కోసం దొంగతనానికి పథకం వేశారు. ఒంటరిగా తిరిగే కొమురయ్య మెడలోని బంగారు గొలుసును లక్ష్యంగా చేసుకుని, మార్చి 11న కరీంనగర్‌లో ఒక స్విఫ్ట్ డిజైర్ కారును అద్దెకు తీసుకుని మాటు వేశారు.

**ఘటన వివరాలు:**

మార్చి 11న రాత్రి 11:30 గంటల సమయంలో కొమురయ్య నేదునూర్ నుండి తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా,నిందితులు కారులో వెంబడించారు. నేదునూర్ శివారులోని మామిడి తోట వద్ద అతడిని అడ్డుకుని, కళ్ళలో కారం చల్లి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఆయన మెడలోని తులం బంగారు గొలుసు మరియు 1,000 నగదు దోచుకుని పరారయ్యారు.

**పోలీసుల దర్యాప్తు- అరెస్ట్:**

?ఈ ఘటనపై సిపి ఆదేశాల మేరకు ఏసిపి కరీంనగర్ రూరల్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సిఐ. మరియు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడమే కాకుండా, కోహెడ మండలంలో ఒక కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు కూడా ఒప్పుకున్నారు.

**అరెస్టయిన నిందితులు:**

?పెనుగొండ అబినైజర్ గుండ్లపల్లి,పంబాల నాగరాజు గుండ్లపల్లి,గుజ్జేటి మధువర్ధన్ బొట్లవనపర్తి–పెద్దపల్లి జిల్లా,మాచర్ల రామ్ చరణ్ గౌడ్ నుస్తులాపూర్,మరో బాల నిందితుడు,స్వాధీనం చేసుకున్న వస్తువులు:నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు టూ08–జుఖీ–3389ఒక తులం బంగారు గొలుసు విలువ సుమారు రూ. 1,00,0004 మొబైల్ ఫోన్లు1,000నగదు

?ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసిపి కరీంనగర్ రూరల్ విజయ కుమార్, తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. కాలనీ ఎస్.ఐ అన్వర్, మరియు కానిస్టేబుళ్లు రాఘవ, ఆకాష్, అనిల్ కుమార్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎం ఎస్ సి సమావేశం

## తల్లులు, మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించిన సర్పంచ్,ఉప సర్పంచ్.



**మానకొండూర్ మీడియా టుడే మార్చి 13**

మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ శైలజ రాణి ఆధ్వర్యంలో ఏ ఎల్ ఎం ఎస్ సిసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ మరియు ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ హాజరై తల్లులు మరియు గర్భిణీ స్త్రీలకు పాలు, గుడ్లు, బాలామృతం తదితర పౌష్టికాహారం ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా ఏ ఎల్ ఎం ఎస్ సికమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ చైర్మన్ గా గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, కమిటీ కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ శైలజ రాణి, సభ్యులుగా గుండేటి అంజలి, బండారి అఖిల, పూన్నం అంజలి, కంది మౌనిక, ఎం రమాదేవి,చావన్ లాల్, చుక్క హర్షిత, వీర్ల స్రవంతి, కన్నవేణి లక్ష్మి, సభ్యులుగా నియమించడం జరిగింది. ప్రతినెల ఈ కమిటీ సమావేశం ఏర్పరచుకొని తల్లులకు మరియు పిల్లలకు ఇలాంటి సమస్యలున్నా కమిటీ సభ్యులకు తెలియజేయాలని అన్నారు. అంగన్వాడీ నుండి అందించే పోషకాహారం ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందేల చూసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీర్ల కోటేశ్వర్, పాదం సందీప్, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, సత్యనారాయణ రెడ్డి, గర్భిణీ స్త్రీలు అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత పై ఆందోళన వద్దు

## మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి - ఉన్నత అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 13**

రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతోపాటు సుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన తెలిపారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వలకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ అధికారులతో సమీక్షిస్తూ బాట్లింగ్ ప్లాంట్ల వద్ద, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద, ఎల్పిజి సరఫరా వాహనాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలిని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా వినియోగదారులు ఎల్పిజి సిలిండర్స్ ను బ్లాక్ మార్కెట్ లకు తరలించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా లో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని వాటి డెలివరి లో ఏవైనా ఆటంకాలు ఎదురైనపుడు జిల్లా లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్లైన్ నం: 040-29700820 ను సంప్రదించగలరు. గృహ సంబంధిత అవసరాలకు సరఫరా చేసే ఎల్పిజి సిలిండర్లను ప్రతిరోజు ఆర్డిఒలు, తహశీలాదార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డియమ్ సివిల్ సప్లయ్ సుగుణ బాయి , జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా హార్టీకల్చర్ అధికారి శ్రీధర్, ఎల్పిజి జిల్లా కొ-ఆర్డినేటర్, ఎల్పిజి సేల్స్ ఆఫీసర్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఇష్టపడి చదివితే మంచి పలితాలు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 13:**
ఇష్టపడి చదివితే మంచి పలితాలు సాధించవచ్చని పిజి హెచ్ఎం ముక్కాల మోహన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం ఉపాధ్యాయులను సన్మానించి. ..గౌరవించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, హాల్ టికెట్ లను అందజేశారు. ఇందులో ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తిక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం, కొండూరి రజినీకాంత్, రాపర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్లకు సన్మానం



**రాయికల్-మీడియా టుడే-మార్చి 13:**
రాయికల్ పట్టణంలో శుక్రవారం అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, అందె రంజిత్, మోసారపు శ్రీధర్, మామిడాల ప్రణయ్, రియాన్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య వ్యవస్థలో కనిపించని యోధులని వారి కృషి వల్లే రోగ నిర్ధారణ వేగంగా జరిగి అనేక ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బెక్కం తిరుపతి, డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య, డీసీ మ్యాకల రమేష్, చార్టెర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, వాసం ప్రసాద్, ఆడెపు రాంప్రసాద్, సుధావేణి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న సంతోష్ గౌడ్ ను ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా సామాజిక సేవకులు బత్తిని నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ల సేవలు అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోద్దుల శివకుమార్, సంజీవ్, రాచకొండ వెంకటేష్, బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ , బాగంగా 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన బి అర్ ఎస్ సీనియర్ నాయకులు గోపు మధు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 13 :**
వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లె, పోచెట్టిపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు మధు ఆధ్వర్యంలో "కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపు మధు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారికి అవసరమైన సహాయం అందించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమార్కులపై చర్యలు తప్పవు : ఏసిపి సారంగపాణి

### యువత రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చట్ట నేరం - గంజాయి తాగిన విక్రయించిన జైలుకే

### పిడిఎస్ బియ్యం అమ్మితే పీడీ యాక్ట్ నమోదు - మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి ఎస్ సారంగపాణి



**మీడియా టుడే మధిర:**
అక్రమార్కులు నిబంధనలను అతిక్రమించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఉపేక్షించబోమని వైరా ఏసిపి సారంగపాణి స్పష్టం చేశారు. మధిరలో శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ మధిర, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక, పిడి ఎస్ బియ్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని, యువత రాస్ డ్రైవింగ్ చేసిన త్రిబుల్ డ్రైవింగ్ చేసిన, ఆర్ సి హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో వైరా డివిజన్ పరిధిలో గంజాయి తాగిన, అమ్మకాలు చేపట్టిన కూడాచర్యలుఉంటాయన్నారు. పేద ప్రజలకు అందించాల్సిన పిడిఎస్ బియ్యం అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారి సమాచారాన్ని ప్రజలు తమ దృష్టికి తెస్తే వారికి తగిన పారితోషికం అందిస్తామన్నారు. అక్రమ దారులకు ముందుగా అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచన సలహాలు ఇప్పించడం జరుగుతుందని, అప్పుడు కూడా వారిలో మార్పు రాకపోతే తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐలు మధు, రమేష్, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పిఏ కు మెమోరాండం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 13 :**
పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ పంచాయతీ కార్మికులు హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి ఏ కు మెమోరాండం సమర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూగ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని, అలాగే మార్చి రెండవ తేదీన ఇచ్చిన సర్కులర్ నిర్ణయం ను వెనక్కి తీసుకోవాలని, ఏదైతే గతంలో మాదిరిగానే ప్రభుత్వమే బడ్జెట్ పెట్టి కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించాలని, పంచాయతీ కార్మికులకు, గత ఎనిమిది సంవత్సరాలుగా వేతనాలు పెంచలేదని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, అలాగే మల్టీపర్పస్ జీవో 51ని సవరించి కేటగిర్లవారిగనే పనులు చేయించాలని, పిఎఫ్ ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, ప్రతి నెల 10వ తేదీలోపు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, ఆన్లైన్లో నమోదు లేని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం గత అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పంచాయితీ కార్మికుల బతుకులు జీవితాలు మాత్రం మారడం లేదని, తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నాను చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులు అవసరమైతే మరో సమ్మె పోరాటానికి సిద్ధమవుతారని, తెలిపారు. ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు



అధికారులకు ప్రజాపాలన,99 రోజుల ప్రణాళిక, అంటూ ఆర్భాటంగా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకునే దాని మీద ఉన్న శ్రద్ధ, కార్మికుల బ్రతుకుల , జీవితాల మీద , జీవన ప్రమాణం పెంచే విధానం మీద , ఉద్యోగ భద్రత కల్పించే దానిమీద మరియు ప్రతినెల వేతనాలు చెల్లించాలని దానిమీద శ్రద్ధ లేకపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పంచాయతీ కార్మికులకు పోరాటాలు కొత్త కాదని ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారికున్న సమస్యలను పరిష్కరించాలని లేనట్లయితే, ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ సిఐటియు మండల కన్వీనర్ కదిరె రమేష్, నాయకులు కొంకట చంద్రయ్య, రవీందర్రావు, చొప్పదండి బిక్షపతి, కండే సదయ్య, చల్లూరి సంపత్, ఇమ్మడి రాజు, శ్రీకాంత్, ఎడ్ల శ్రావణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే


### కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం



హైదరాబాద్లోని మల్లాపూర్ ఎస్.వి. నగర్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్లో "ప్రధానమంత్రి విశ్వకర్మ ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశంగా నిపుణులు వివరించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కళాకారులు, కార్మికులు మరియు స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ హానర్గా కొత్త రామారావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వానికి చెందిన ఎంఎస్ఎంఈ--డిఎఫ్ఓ, బాలానగర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాగస్వాములుగా ధేరం ఉషా గారు ఆర్యంలోని అభయా అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సంస్థ, జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయంతి గారు, ఈడీపీ స్పీకర్ గణేష్ గారు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శోభ గారు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు. అభయా సంస్థ సభ్యులు భాను, షకీలా, జయ, అనిత కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. అలాగే కమ్యూనిటీ సపోర్టర్లుగా సుమలత, లావణ్య, రాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్లో ఆర్థికంగా బలపడే మార్గాలను నిపుణులు వివరించారు.

# పరకాల పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

### - ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి







**వరంగల్ జిల్లా, బ్యూరో మర్చి 13,మీడియా టుడే.**
పరకాల పట్టణ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని అన్నారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. అలాగే పట్టణ కేంద్రంలో పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరకాల పట్టణం మరింత అభివృద్ధి చెందేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మీకు కావాలంటే దీనికి చిన్న 380 అక్షరాల గూగుల్ న్యూస్ వెర్షన్ కూడా తయారు చేసి పంపిస్తాను.

## ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



**తాండూరు(మంచిర్యాల)మార్చి 13.మీడియా టుడే..**
తాండూరు మండలం మాదారం గ్రామపంచాయతీలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం సర్పంచ్ కుశ్నపల్లి లక్ష్మణ్ ,ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డిలు కలిసి నాయబ్ తహసిల్దార్ కల్పనకు వినతి పత్రం అందజేశారు. మాదారం పంచాయతీ పరిధిలో ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల స్థానిక ప్రజలతో పాటు విద్యార్థులకు ఆధార్కు సంబంధించిన ప్రతి విషయమై బెల్లంపల్లికి వెళ్లి పని చేయాల్సికోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రస్తుతానికి ఆధార్ అప్డేట్ చాలామందికి అవసరం ఉన్న నేపథ్యంలో రెండు రోజులపాటు పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచి ప్రజల అవసరాలను తీర్చాలని ఈ వినతి పత్రం ద్వారా మీకు తెలియజేయడం జరుగుతుందన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ తాసిల్దార్ మీ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ జుర్కి రమేష్ పటేల్


**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిది మర్చి 13.**



శంషాబాద్ మండలంలోని పిల్లని గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జుర్కి రమేష్ పటేల్ మాట్లాడుతూ నేడు 10వ తరగతి పరీక్షలు ఉండడంతో విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు సరైన సమయానికి ఎగ్జామ్ సెంటర్ లోకి వెళ్లాలని సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రాజేంద్ర నియోజకవర్గంలో మండలాలలో అధిక మార్కులు సాధించాలని కోరారు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి మంచి పేరు తేవాలని కోరారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**( సూర్యాపేట జిల్లా )// హుజూర్ నగర్: మీడియా టుడే మార్చి 13 :**



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని రఘునాధపాలెం గ్రామంలో సబ్ స్టేషన్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది . ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి .స్థానికులు క్షతగాత్రున్ని 108 లో హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వెంకటరాంపురం గ్రామంలో నూతన వీధిలైట్లు ఏర్పాటు.

**కోదాడ, మార్చి 13 (మీడియా టుడే)-:**



అనంతగిరి మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామంలో శనివారం సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ నాలుగో వార్డ్ లో కొత్త వీధిలైట్లు వేయించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా త్వరగా స్పందిస్తానని సాధ్యమైనంత త్వరగా ఆ పనిని కంప్లీట్ చేసే విధంగా ఉంటాను అని వారు అన్నారు ఎండకాల సమయంలో నీటి కొరత లేకుంట గ్రామంలో చూసుకుంటానని అన్ని విధాలుగా అభివృద్ధికి ముందు ఉంటానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాలుగో వార్డ్ నెంబర్ బొల్లి కొండ శార్ వార్డ్ ఇన్చార్జి కొండపల్లి ఉపేందర్, కొండపల్లి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## గాలిపల్లి గ్రామం లో కోతుల బెడద కోసం ఎలుగు బంటి వేషధారణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 13 :**



ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి , ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్, గ్రామ పంచాయితీ పాలకవర్గం అధ్వర్యంలో కోతుల బెడదను తగ్గించేందుకు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కొట్టెపేల్లి బాబు విన్నూతంగా ఎలుగు బంటి వేషం వేసి ప్రయత్నం చేశారు వేషధారణతో గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ కోతులను తరిమికొట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్ వార్డ్ సభ్యులు అన్నాడి నిర్మల సంపత్ రెడ్డి, పర్శరాం గారి శ్రీనివాస్ రెడ్డి, సుధగొని శ్రీకాంత్ గౌడ్, బొలుమాల వరలక్ష్మి అర్జున్, కొట్టేపెల్లి పద్మ బాబు, కర్రావుల శ్రీకాంత్, ఆర్కుటి విజయ లక్ష్మి, గోవికారి నరేష్, బట్టు స్రవంతి అరుణ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగోని వెంకటేశం, మాజీ ఎంపీటీసీ బోలుమాల లక్ష్మన్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారుఅనిత విక్రమ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు

### రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేల విజయ్ / మీడియా టుడే,మార్చి 13, 2026:**
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రబీ పంటల ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో డి సి పి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎ సి పి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈ ఈ విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, పౌరసరఫలాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది





**రాయికల్-మీడియా టుడే-మార్చి 13:**
గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో 36 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 14 లక్షల 36 వేల రూపాయల విలువగల చెక్కులను,15 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 15లక్షల రూపాయల విలువగల చెక్కులను, గల్ఫ్ లో మరణించిన పట్టణానికి చెందిన తోట ధర్మయ్య, అల్లిపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ కుటుంబ సభ్యులకు 5లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం రాయికల్ పట్టణ ప్రభుత్వ బాలుర పాఠశాలలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు మంచి విద్య బోధన కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు విద్యతో ఏదైనా సాధించవచ్చుని....విద్యతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని, దివ్యాంగులకు, గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ కట్కం రవీందర్, కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో చిరంజీవి, ఎంపిఓ సుష్మా, వైస్ ఛైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, బత్తిని మహేశ్వరి, పుర్రె శ్రీధర్, మాజీ ఛైర్మెన్ మోర హనుమండ్లు, నాయకులు రాజరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి, సురేందర్ నాయక్,బెజ్జంకి మోహన్, శేఖర్ రెడ్డి, అనుపురం శ్రీనివాస్ గౌడ్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, యంఏ ముఖీద్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెట్టింపు మోతాదు కంటి చుక్కల టీకాతో కోళ్ల మరణాలకు చెక్



**కోదాడ, మార్చి 13 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణం పరిసర ప్రాంతాల్లో గత నెలలో అకస్మాత్తుగా రోగాలతో చనిపోతున్న కోళ్లకి వివిధ ఔషధాలతో అందించిన వైద్యం ఫలించి మరణాలు తగ్గు ముఖం పట్టాయి. ముఖ్యంగా సర్జికల్ స్పిరిట్ వైద్యం లో చేర్చాక సత్ఫలితాలు వచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో కొల్ల మరణాలు తిరిగి ప్రారంభం అవ్వగా అశోక్ నగర్ నుండి జబ్బు సోకిన కోళ్లను ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. కోళ్లను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, హైదరాబాద్ లోని కోళ్ల ప్రత్యేక వైద్యనిపుణుల సలహాలు తీసుకొని కొక్కెరరోగానికి చిన్న వయస్సులో అందించే చుక్కల టీకాలు రెట్టింపు మోతాదు గా రెండు చుక్కలు కంట్లో వేసి వైద్యం అందించారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ గతం లో జబ్బుసోకడానికి ముందే టీకాలు వాడే పరిస్థితి. ఒక వేళ జబ్బు సోకాక టీకా వేస్తే కోడి శరీరంలో వైరస్ తీవ్రత పెరిగి కోళ్లు త్వరగా మరణిస్తాయని టీకా తిరిగి వేయకుండా ఉండే పరిస్థితి ఉండేది అన్నారు. కానీ మారుతున్న కాలానుగుణ మార్పులు, ముల్లును ముల్లు తోనే తీయాలనే సామెత ప్రకారం 5 రోజుల నుండి ఎంత వయస్సు ఉన్న కోడికైనా ఆరోగ్యంగా ఉన్నా జబ్బుతో ఉన్నా కోడి పిల్లలకు వేసే ఎఫ్ 1 లసోటా టీకా చుక్కలను ఒకటి బదులుగా రెండు చుక్కలు వేస్తే కోళ్ల మరణాలు అరికట్టవచ్చని ఈరోజునుండి కోదాడ పరిసరాల్లో ఉన్న కోళ్ళకి కంట్లో రెండు చుక్కల టీకా వేయించువలసినదిగా పెరటి కోళ్ల పెంపకం దారులకు సూచిస్తున్నామని తెలిపారు. కోసుకొని తినే కోడే కదాని అలసత్వం వహిస్తే కోడికి 32 వేల చొప్పున పది కోళ్లున్న రైతుకి మూడు లక్షల పైన నష్టం వాటిల్లుతుందని, కొంచెం శ్రద్ధ తో సకాలంలో వైద్యంతో లక్షల సంపద కాపాడుకొచ్చని అన్నారు. చికిత్సా కార్యక్రమములో సిబ్బంది చంద్రకళ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

**విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడి ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలి**

**శంషాబాద్ మండల్ బి.అర్.ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా**

**శంషాబాద్ మీడియా టుడే మార్చి 13**
పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడి ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలని శంషాబాద్ మండల్ బి.అర్.ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మార్చ్ 14 నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర పదో తరగతి ఎస్. ఎస్.సి వార్షిక పరీక్షలను రాయబోయే విద్యార్థిని విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన దశ. ఇప్పటివరకు మీరు కష్టపడి చేసిన చదువు, పట్టుదల మరియు క్రమశిక్షణ మీకు తప్పకుండా మంచి ఫలితాలను అందిస్తాయని నమ్మకం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని



కోరుకుంటున్నాన్నరు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడ విద్యార్థులకు ధైర్యం చెప్పి, ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సమయపాలన పాటిస్తూ, పరీక్షా నియమాలను గౌరవిస్తూ ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నానన్నారు తెలంగాణ రాష్ట్రంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మరోసారి ఆల్ ద బెస్ట్ అని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# పే స్కేలు అమలు చేయాలని వినతి

**రాయికల్-మీడియా టుడే-మార్చి 13:**



రాయికల్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు పేస్కేల్ అమలు చేస్తూ.. .రెగ్యులరైజేషన్ చేయాలని శుక్రవారం తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2011, 2012వ సంవత్సరాలలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు నందు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల నియామకాలను రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ప్రాతిపాదికన టిటిసి, బిఈడి అర్హతలు ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయగా నేటి వరకు మా యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కాని ఇప్పటివరకు రిసోర్స్ పర్సన్ లకు పే స్కేలు, రెగ్యులరైజేషన్ అమలు చేయలేదని...వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 13:**

రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శుక్రవారం ఫ్రైడే డ్రైడే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. నోడల్ అధికారి శ్రీధర్ రావు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. 4వ, 10వ వార్డులలో డ్రైనేజిలలో బ్లీచింగ్, తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కీర్తి నాగరాజు, నాయకులు తురగ శ్రీధర్, మచ్చ శేఖర్, ఆర్పిలు, అంగన్‌వాడిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక క్షేత్ర స్థాయిలో పరిశీలన

## - ఎంపిడిఒ వేణుగోపాల్ రావు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి14 :**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోనికోనేరుపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక లో భాగంగా నిర్వహిస్తున్న పనులను ఎంపీడిఓ ఆర్ వేణుగోపాల్ రావు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. నర్సరీలో మొక్కల గ్రేడింగ్ చేస్తున్న ఉపాధి కూలీలకు తగిన సూచనలు, సలహాలు అందించారు. పనిలో వారికి అందుతున్న సదుపాయాలు, సేవలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం మజ్జిగ, ఓఆర్ఎస్ పాకెట్స్ ను అందజేశారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగించు కోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, వార్డు సభ్యులు కొలపురి మమత, కార్యదర్శి శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్ జగదీష్,అశోక్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతియేట ఉచిత ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న రాజశేఖర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి14 :**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు గత 9సంవత్సరాలుగా బీసవేని రాజశేఖర్ ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్ ను అందజేస్తున్నందుకు పలువురు అతని సేవలను అభినందించారు. కారిక్రమంలో సర్పంచ్ లింగాల ఆనంద్,ఉపసర్పంచి రమణారెడి, ప్రధానోపాధ్యాయుడు నాగేందర్,ఉ పాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ**
**మార్చి 13 కోదాడ (చిలుకూరు)**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతికని చిలుకూరు మండలం రామాపురం సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామంలో ముస్లిం సోదరులు ,సోదరిమణులకు సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యులు గన్నా కోటేశ్వర వర్మ,ముస్లిం సోదరులు షేక్ అబ్దుల్ నభి, షేక్ మస్తాన్,పాషామియా,అజిజ్ మియా,గౌస్మియా,రంజాన్ అలీ, షేక్ మీరా (బిఆర్ఎస్),జానిమియ ,నజీర్, ప్రభుత్వ ఉద్యోగులు షేక్ మస్తాన్, జబ్బార్,రఫీ,సాదె నాగేశ్వరరావు,దూదిపాళ్ళ వెంకటేష్ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ రైతుల విజ్ఞాన యాత్ర

**జగిత్యాల జిల్లా మార్చి 13 మీడియా టుడేన్యూస్ ప్రతినిధి ( సట్టా రాజశేఖర్**

ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 150 మంది ఆయిల్ పామ్ రైతులను రైతు విజ్ఞాన యాత్ర రైతు శిక్షణా కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లాలోని అక్కనపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను, నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, శుక్రవారం జెండా ఊపి ప్రారంభించరు.జిల్లాలో 2022-23 సంవత్సరంలో నాటిన తోటల నుండి మే, జూన్ నెల నుండి కోత ప్రారంభమవుతుంది కాబట్టి రైతులను సిద్దిపేటలోని తోటలలో కోత విధానం ఫ్యాక్టరీ సందర్శించరు. పంట కోత దశలో ఉన్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి అక్కడి రైతులు పంట సాగు పూర్తి వివరాలు వివరించారు కోత ప్రారంభమైనప్పటి నుండి ఈ 2 సంవత్సరాలలో 31 సార్లు గెలల కోత చేయడం జరిగిందని, మిగతా పంటలతో పోలిస్తే కోతుల బెడద, అకాల వర్షాల వల్ల నష్టం లేకుండా ఈ పంట లాభదాయకంగా ఉందని తెలిపారు.రైతులు ఎలాంటి దశలో గెలల కోత చేపట్టాలో స్వయంగా పరిశీలించడం జరిగింది.అనంతరం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ఫెడ్ ఫ్యాక్టరీ ని సందర్శించడం జరిగింది.అక్కడి అధికారులు ఫ్యాక్టరీ లో ఆయిల్ తయారుచేసే విధానం రైతులకు వివరించడం జరిగింది.ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రైతులకు అన్ని పంటల కంటే ఆయిల్ పామ్ లాభందయకంగా ఉంటుందని, పంట ప్రాముఖ్యత వివరించారు.ఈ విజ్ఞాన యాత్రలో జిల్లా



ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి కే.లత, సాంకేతిక ఉద్యాన అధికారి జి.శ్యాంప్రసాద్, ఉద్యాన అధికారులు శ్రీమతి స్వాతి, అర్చన, కే.శ్రీనివాస్ రెడ్డి,ఉద్యాన విస్తరణ అధికారులు రాజేష్,అన్వేష్, యన్.అనిల్,ఏ. అనిల్,వంశీ, శ్రీలత,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, అన్ని మండలాల రైతులు పాల్గొన్నారు.

## »»MUSI INVITES"

# కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ఉద్దేశం కాదు.మూసీ పరివాహక ప్రాంతంలో బుల్డోజర్లు తీసుకెళ్తున్నారని కొందరు అంటున్నారు కేంద్రం తెచ్చిన చట్టాన్ని అమలు చేస్తామంటే కొందరు అడ్డుపడతామంటున్నారు కేవలం ఇది మూసీ పునరుజ్జీవనం మాత్రమే కాదు... మన సంస్కృతిని, చరిత్రను కాపాడుకోవడం అందులో భాగంగానే నల్ల చెరువు, బతుకమ్మ కుంట బమ్రూక్ ఉద్దౌలా వంటి చెరువులను పునరుద్ధరించాం ఇవాళ మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకుంటున్నవారు మూసీ పరీవాహకంలో నివసించగలరా వాళ్లు ఉంటానంటే అన్ని సౌకర్యాలతో కంటైనర్ హౌస్ ఇస్తా.. మూడు నెలలు అక్కడ ఉండగలరా? ఎందుకు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.పేదలకు సరైన మౌలిక వసతులు కల్పించొద్దా? బ్లూ కాలర్ జాబ్స్ క్రియేట్ చేయొద్దా? పర్యటక అభివృద్ధి జరగొద్దా? నైట్ ఎకానమి అభివృద్ధి చెందొద్దా?అభివృద్ధిని అడ్డుకుని ఇంకా వెనక్కి రాతి యుగాల వైపు వెళ్ళిపోదామా నిజాం చేసినదాంట్లో పది శాతం కూడా మనం చేయకపోతే చరిత్ర మనల్ని క్షమిస్తుందాబ్యూటిఫికేషన్.. లూటిఫికేషన్ అని కొందరు మాట్లాడుతున్నారు. 5 వేల కోట్లతో గాంధీ విగ్రహం అంటూ సొంత తెలివి ప్రదర్శిస్తున్నారు ఎంత పెద్ద యుద్ధాన్నైనా శాంతితో గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపించారు. అలాంటి మహాత్ముడి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనపై లేదామన చరిత్రను తిరిగి రాసుకునే అవకాశాన్ని మనం వదులుకుందామా? దేవతలు యజ్ఞాలు చేసినపుడు రాక్షసులు భగ్నం చేసే ప్రయత్నం చేశారు సుబాహు, మారీచుడు అడ్డుకునే ప్రయత్నం చేస్తే లోక కళ్యాణం కోసం చేసే యజ్ఞం ఆగిందా? లోకకళ్యాణం కోసం చేసే పనులకు సహకరించకపోయినా ఫరవాలేదు.. కానీ దయచేసి అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు.ఈ ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు.. ఎవరి ఆస్తులు గుంజుకునేందుకు కాదు.. ఇది భవిష్యత్తరాల కోసం మనం చేస్తున్న అభివృద్ధి ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం.మూసీ పునరుజ్జీవనంతో రాష్ట్రం గ్రోత్ ఇంజన్ గా మారుతుంది ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగినపుడు కూడా కొందరు భూములు కోల్పోయారు మూసీ బాధితులకు ఎలాంటి పరిహారం ఇద్దామో చెప్పండి మూసీ పరివాహక నిరాశ్రయుల పూర్తి వివరాలు మా దగ్గర ఉన్నాయి జన ఆందోళన్ సంఘంతో మాట్లాడి మా ప్రభుత్వం ఇండ్లు నిర్మించే ప్రయత్నం చేస్తోంది స్కూల్స్, ఇతర సౌకర్యాలతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో వారికి ఉపాధి కలిగించే ప్రయత్నం చేస్తున్నాం పేదలకు మేలు చేయడానికే మా ప్రభుత్వం ఉంది రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ చేస్తున్నారని కొందరు విమర్శిస్తున్నారు రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం రియల్ ఎస్టేట్ చేస్తే తప్పేంటి? పర్యాటకం అభివృద్ధి చేస్తే తప్పేంది? ప్రపంచమంతా మన హైదరాబాద్ వైపు చూస్తోంది. హైదరాబాద్ సురక్షిత నగరం పేదవాళ్లను నిరాశ్రయులను చేయాలని మేం అనుకోవడంలేదు పేదలతో శత్రుత్వం పెంచుకుంటే ఎవరైనా మళ్లీ అధికారంలోకి వస్తారామూసీ పునరుజ్జీవం జరిగితే కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి మంచి పేరు వస్తుందని, ఇక వాళ్లకు అధికారం కలగానే మిగులుతుందని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు కడుపులో కుళ్ళు, మాటల్లో విషం , చూపుల్లో పగ తో అడ్డుకోవాలని చూస్తున్నారు నేను మీలో ఒకడిని.. మీ సలహాలు సూచనలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. అందరి సహకారంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసుకుందాం

ప్రజల్ని ఆందోళనకు గురిచేసేలా కొంతమంది ఉద్దేశ పూర్వకంగా, మరికొందరు అసంపూర్ణ సమాచారంతో అర్ధసత్యాలను ప్రచారం చేస్తున్నారు అధికారాన్ని కాపలాదారుగా వినియోగిస్తాం తప్ప... ప్రజలపై ఆధిపత్యం చెలాయించడానికి కాదు అనేది మా ప్రభుత్వం నమ్ముతుంది అందుకే ముఖ్యమంత్రిగా ఒక బాధ్యతతో ఈ కార్యక్రమం ద్వారా వాస్తవాలను ప్రజలకు చెప్పాలని భావించాం మానవ నాగరికత నది చుట్టూనే అభివృద్ధి చెందింది ప్రపంచ దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తుంటే.. మనం వెనకబడితే భవిష్యత్ తరం మనల్ని క్షమించదు అన్నివర్గాల మేధావులతో సమావేశమై ఎలాంటి అభివృద్ధి చేయాలనే అంశంపై సూచనలు తీసుకున్నాం 1908 మూసీ వరదలు నగరాన్ని ముంచెత్తాయి ఆ సమయంలో ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యతో సంప్రదించి వరదల నియంత్రణకు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లను నిజాం నిర్మించారు వందేళ్లుగా వరద ముప్పు నుంచి నగరాన్ని కాపాడటమే కాదు.. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆ రిజర్వాయర్లు ఉపయోగపడుతున్నాయి. గొప్ప వారసత్వ సంపద కలిగిన ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా? నేను ఎవరినీ విమర్శించదలచుకోలేదు, కానీ విజ్ఞప్తి చేయదలచుకున్నా...పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్లు ఎందుకు మూసీ ప్రక్షాళన అడ్డుకుంటున్నారుఅభివృద్ధిని అడ్డుకోవడం సమస్యకు పరిష్కారం కాదు.. ఎందుకు అడ్డుకుంటున్నారో కారణం చెప్పండి.. ఏదైనా తప్పులు ఉంటే సూచనలు చేయండి. పాలకులు మారినా నగర అభివృద్ధి ఆగలేదు... 1994 నుంచి ఇప్పటి వరకు పరిపాలనలో పాలసీ పెరాలసిస్ ఎప్పుడూ రాలేదు ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేసినా కొంతమందినే గుర్తుంచుకుంటాం దార్శనికతతో అభివృద్ధి ప్రణాళికలు రచించి అభివృద్ధి చేసిన వారే చరిత్రలో గుర్తుంటారు ఆనాడు హైదరాబాద్ నగరాన్ని నిజాం ఎకనామిక్ జోన్ గా తీర్చిదిద్దారు అలాంటి నగరాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ ఆనాడు అస్థికలు కలిపారు. అంతటి చరిత్ర ఉన్న బాపూ ఘాట్ ను ఎంతమంది పర్యాటకులు సందర్శిస్తున్నారు? ాలుష్యంతో మూసీ నది విషతుల్యంగా మారింది మానవ తప్పిదాలతో నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో పుట్టిన మూసీ నది హైదరాబాద్ కు వచ్చే సరికి కాలుష్యమయంగా మారుతోంది మూసీకి, హైదరాబాద్ నగరానికి ఎంతో గొప్ప చరిత్ర ఉంది రాజకీయ ప్రయోజనాల కోసం ఆ చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామాలేక మూసీనదితో పాటు హైదరాబాద్ నగరాన్ని పునరుజీవింపజేసుకుందామా? ఎవరికో నష్టం కలిగించాలన్నది మా ప్రభుత్వ

# నెలసరి సెలవులపై చట్టం చేస్తే సమస్యలు: సుప్రీంకోర్టు


**తప్పనిసరి చేస్తే ఉద్యోగాల్లో ఇబ్బందులు - మహిళలపై వివక్ష పెరిగే ప్రమాదం**

**అవగాహన పెంచాలని కోర్టు సూచన**



**న్యూఢిల్లీ, 13 మార్చి**

) : మహిళలకు నెలసరి సమయంలో తప్పనిసరిగా సెలవులు ఇవ్వాలనే చట్టాన్ని అమలు చేస్తే అది మహిళలకే సమస్యలు తెచ్చే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అలాంటి చట్టం అమలు చేస్తే చాలా మంది ఉద్యోగ దాతలు మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి వెనుకాడే అవకాశం ఉందని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలు చివరికి వారి అవకాశాలను తగ్గించే పరిస్థితి రాకూడదని ధర్మాసనం తెలిపింది. నెలసరి సమయంలో మహిళలకు తప్పనిసరిగా సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తీసుకురావాలని కోరుతూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు



చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇలాంటి చట్టాలు తీసుకురావడం వల్ల మహిళల ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు మహిళలను నియమించుకోవడంలో వెనుకడుగు వేయవచ్చని కోర్టు పేర్కొంది.మహిళలకు నెలసరి సమయంలో సెలవులు ఇవ్వడం తప్పనిసరిగా చేస్తే వారిలో మానసిక భయాందోళనలు కూడా పెరిగే అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది. దీనివల్ల మహిళలు పురుషుల కంటే తాము బలహీనులమనే భావన కలిగే ప్రమాదం ఉందని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సమాజంలో సరైన అవగాహన పెంచడం అవసరమని, సున్నితంగా ప్రజలను చైతన్యపరచడం ముఖ్యమని కోర్టు సూచించింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఎంఆర్ షంషాద్ కేరళ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావించారు. కేరళలో విశ్వవిద్యాలయాలకు చెందిన మహిళా విద్యార్థినులకు నెలసరి సెలవులు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అలాగే కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాయని తెలిపారు. అయితే దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి అలాంటి నిర్ణయాలు ప్రత్యేక పరిస్థితుల్లో తీసుకున్నవని తెలిపారు. కానీ దేశవ్యాప్తంగా తప్పనిసరి చట్టంగా అమలు చేస్తే మహిళల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. అప్పుడు సంస్థలు మహిళలను నియమించుకోవడంలో వెనుకడుగు వేయవచ్చని, అది వారి వృత్తి జీవితంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# హైదరాబాద్ రాష్ట్ర నవశకానికే నాంది

**ప్రజాస్వామ్య పరిపాలనకు బాటలు వేసిన నాయకుడుస్వాతంత్ర్య సమరంలో చురుకైన పాత్ర**

**- సామాజిక న్యాయం, భూసంస్కరణలకు కట్టుబాటు**

**- హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా తొవ్వ అక్షర నివాళి**



హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా ఆయన సేవలను వివిధ వర్గాల ప్రజలు స్మరించుకుంటున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాస్వామ్య పరిపాలనకు మార్గదర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అర్థం చేసుకొని ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయింది.తెలంగాణ ప్రాంతంలో ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో బూర్గుల రామకృష్ణారావు కీలక పాత్ర పోషించారు. నిజాం పాలనలో ప్రజలకు స్వేచ్ఛ, హక్కులు లభించాలనే లక్ష్యంతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటికి పరిష్కారం కనుగొనేందుకు ఆయన నిరంతరం కృషి చేశారు. ఆయన పోరాట స్ఫూర్తి ప్రజల్లో ధైర్యాన్ని నింపింది.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమయంలో ఆయన ప్రజలతో మమేకమై పనిచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల పరిస్థితులను దగ్గరగా గమనించి వారి సమస్యలను అర్థం చేసుకున్నారు. విద్య, సామాజిక సమానత్వం, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి విశేషమైనది. హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయిన తరువాత ప్రజాస్వామ్య పాలనను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1952లో హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగించడానికి ఆయన కట్టుబడి పనిచేశారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుల సంక్షేమానికి ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. భూసంస్కరణలు అమలు చేయడం ద్వారా పేద రైతులకు భూములు అందించే ప్రయత్నం చేశారు. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల పురోగతికి దోహదపడ్డారు. రైతులు ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం కూడా బూర్గుల రామకృష్ణారావు అనేక చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అవకాశాలు పెరగాలని భావించి పాఠశాలలు స్థాపించడం, విద్యను ప్రోత్సహించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇచ్చారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన నమ్మకం. సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలను ఆయన పాలనలో ప్రతిబింబి ంచారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించ ాలని ఆయన భావించారు. ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు ఆయనను ఒక ప్రజానా యకు డిగా నిలబెట్టాయి. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో ఆయన చూపిన దూరదృష్టి ప్రత ్యేకంగా గుర్తిం చదగినది. బూర్గుల రామకృష్ణారావు సేవలు తెలంగాణ ప్రాంత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ప్రజల హక్కులు, సమానత్వం, అభివృద్ధి అనే లక్ష్యాలతో ఆయన సాగించిన ప్రజాసేవ తరువాతి తరాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన జయంతి సందర్భంగా పలువురు నాయకులు, సామాజిక వేత్తలు, ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిస్తున్నారు. హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయిన తరువాత రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో బూర్గుల రామకృష్ణారావు కీలక పాత్ర పోషించారు. 1952లో హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతుల సంక్షేమం కోసం భూసంస్కరణలు అమలు చేయడం, పేదలకు భూములు అందించడం, విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతి కోసం కూడా పలు చర్యలు చేపట్టారు.సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల సంక్షేమం అనే లక్ష్యాలతో బూర్గుల రామకృష్ణారావు పాలన సాగింది. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ఆయన ఒక ఆదర్శ నాయకుడిగా నిలిచారు. ఆయన చూపిన మార్గం తరువాతి తరాలకు దిశానిర్దేశం చేసింది. తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామ్య పరిపాలన స్థాపనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయప డుతున్నారు. ఆయన జయంతి సందర్భంగా పలువురు నాయ కులు, ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిస్తున్నారు.


# మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత

**అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థలో విశేష సేవలు- నక్సలిజం అణచివేతలో కీలక పాత్ర**

హైదరాబాద్, 13 మార్చి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర (82) కన్నుమూశారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకు ంటున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుని ఇంటికి వెళ్లిన అనంతరం బాత్రూంలో పడిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఆయన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తిరిగి నిమ్స్‌కు తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఆయన ప్రాణాలను కాపాడలేకపోయారు.



1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హెచ్‌జే దొర శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీజీపీగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి విశేష సేవలు అందించారు. ముఖ్యంగా రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడంలో కీలక పాత్ర పోషించి ప్రత్యేక గుర్తింపు పొందారు. జాతీయ స్థాయిలో కూడా పలు కీలక పదవులు నిర్వహించారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా, సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా సేవలు అందించారు. 1996లో డీజీపీగా ప్రమోషన్ పొందిన ఆయన తన సుదీర్ఘ సేవా కాలంలో పోలీస్ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారు. తన వృత్తి జీవిత అనుభవాలను 'జర్నీ త్రూ టర్బ్యులెంట్ టైమ్స్' అనే ఆత్మకథలో పొందుపరిచారు. ఆయన మరణం పోలీస్ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

## కొత్త పార్టీ పేరును ప్రకటించిన శశికళ

**ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం స్థాపన**

**తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికల్లో పోటీ ప్రకటన**

**పార్టీ జెండాలో అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్రాలు**




**చెన్నై, 13 మార్చి**

: తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సన్నిహితురాలు, అన్నాడీఎంకే మాజీ ప్రధాన కార్యదర్శి వీకే శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. ఆ పార్టీకి "ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం" అనే పేరు పెట్టినట్లు ఆమె వెల్లడించారు. ఏఐపీటీఎంఎంకే అనే సంక్షిప్త పేరుతో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24న రామనాథపురం జిల్లాలోని కాముతి ప్రాంతంలో జరిగిన సమావేశంలో పార్టీ జెండాను శశికళ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. పార్టీ చిహ్నంగా కొబ్బరి చెట్ల తోటను ప్రకటించారు. పార్టీ జెండాలో నలుపు, తెలుపు, ఎరుపు రంగులు ఉండగా, దివంగత నేతలు సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, జయలలిత చిత్రాలను కూడా జెండాలో చేర్చినట్లు తెలిపారు.ప్రస్తుతం 71 సంవత్సరాల వయసులో ఉన్న శశికళ త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ పార్టీని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తమిళనాడు మరియు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని ఆమె వెల్లడించారు. తమ పార్టీ చిహ్నం ఐక్యతకు ప్రతీక అని శశికళ అన్నారు. తమ పార్టీ ఒక ఉమ్మడి కుటుంబంలా కలిసి పనిచేస్తుందని తెలిపారు. తమ నాయకుడు ఎంజీ రామచంద్రన్ ఎదుర్కొన్న పరిస్థితులను తాను కూడా ఎదుర్కొంటున్నానని, కార్యకర్తలు ప్రారంభించిన పార్టీలోనే ఆయన చేరి ప్రజల మద్దతు పొందారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తమ పార్టీ బలంగా ఎదుగుతుందని శశికళ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మెదక్ ప్రభుత్వ దవాఖానలో ఏసీబీ దాడులు

**ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన అధికారులు**

**రికార్డులను పరిశీలిస్తున్న దర్యాప్తు బృందం**

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో అక్రమాల ఆరోపణలు**

**మెదక్, 13 మార్చి**



: మెదక్ ప్రభుత్వ ఏరియా దవాఖానలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకసి ్మకంగా దాడులు నిర్వహిం చడం స్థానికంగా కలకలం రేపింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో అధి కారుల బృందం ఆసుపత్రిలో తనిఖీలు చేపట్టింది. ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరిపాలనా వ్యవహారాలపై కూడా అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తూ అధికారులు విచారణ కొనసాగిస్తు న్నారు. మెడికల్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.ఈ తనిఖీలకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాలేదు. దర్యాప్తు పూర్తయ్యాక అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలి

**కొండా సురేఖ -ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం**

**99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు**

**ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా చేరాలన్న సూచన**



**వరంగల్, 13 మార్చి**

: గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై జిల్లాలోని ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ నుంచి మంత్రి వరకు అందరూ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా అధికారులు పనిచేస్తూ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరగా క్లియర్ చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. అదే విధంగా గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కొండా సురేఖ పేర్కొన్నారు.



## డబ్బుని అమితంగా ప్రేమిస్తా!

నటనతో ఇంప్రెస్ చేస్తూనే అందంతో ఆకట్టుకునే పాత్రలు కథానాయికలకు అరుదుగా దొరుకుతాయి. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమాలో కాయాదు లోహర్ పోషించింది ఆ తరహా పాత్రే. త్వరలో విశ్వక్‌సేన్ 'ఫంకీ' సినిమాతో ఈ అస్సాం చిన్నది తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నది. ఇందులో పాత్ర కూడా అటు అందం, ఇటు అభినయం మేళవింపుగా ఉంటుందని చెబుతున్నది కాయాదు లోహర్. ఇటీవల ఈ పాత్ర గురించి ఆమె మాట్లాడుతూ 'ఇది సినిమా నేపథ్యంతో కూడిన కథ. ఇందులో నేను నిర్మాత కూతురుగా కనిపిస్తా. నా క్యారెక్టర్ పేరు చిత్ర. తండ్రి డబ్బుని ఆదా చేయాలని ఆశించే కూతురు పాత్ర. అంతేకాదు, మనీ మేనేజ్మెంట్ గురించి తను ఎక్కువగా మాట్లాడుతుంటుంది. డబ్బుని అమితంగా ప్రేమిస్తుంది. నిజంగా విభిన్నమైన పాత్రని చెప్పొచ్చు. విశ్వక్ ఇందులో డైరెక్టర్‌గా కనిపిస్తారు. మా ఇద్దరి కాంబినేషన్ సీన్స్ వినోదాత్మకంగా ఉంటాయి. దర్శకుడు అనుదీప్ రాసుకున్న కథలోనే తెలియని ఫన్ ఉంది. అదేంటో రేపు మీరు థియేటర్లలో చూస్తారు' అని తెలిపింది కాయాదు లోహర్. ఫిబ్రవరి 13న ప్రేమికుల రోజు కానుకగా ఈ సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే.



## ఆ హక్కు.. అందరికీ ఉంది!

తమ రూపాన్ని మెరుగుపరుచుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని అంటున్నది బుల్లితెర నటి ప్రియాంక చాహర్ చౌదరి. సర్జరీలతో శరీరాన్ని నాజూకుగా మలుచుకున్నదంటూ.. ప్రియాంకపై కొద్దికాలంగా సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. తనపై వస్తున్న రూమర్లపై స్పందించింది ప్రియాంక. "సర్జరీలతో నా రూపాన్ని మార్చుకున్నానని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. చాలాకాలంగా ఇలాంటి మాటలు వింటూనే ఉన్నాను. కానీ, అవన్నీ వాస్తవాలు కాదు" అంటూ చెప్పింది. "గతేడాది నా ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాను. ఎక్కువ మోతాదులో యాంటి బయాటిక్స్ తీసుకోవాల్సి వచ్చింది. అయితే, చాలా మందికి ఈ విషయం తెలియదు. వాటి ప్రభావం వల్లే నేను బరువు తగ్గాను. నా ముఖంలోనూ కొద్దిగా మార్పులు వచ్చాయి. దానికే కొందరు ఏదేదో ఊహించుకుంటున్నారు. నాపై లేనిపోని ఆరోపణలు గుప్పిస్తున్నారు" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఇక ప్రతి ఒక్కరికీ తమ రూపాన్ని మెరుగుపరుచుకునే హక్కు ఉందనీ, అది పూర్తిగా వారి ఇష్టమేనని స్పష్టం చేసింది. "నేను కళ్లకు కాజల్ అద్దుకున్నా, లెన్స్ పెట్టుకున్నా.. ముఖానికి ఏదో చేయించుకున్నానని అనుకుంటారు. అందుకే నేను చెప్పేదేంటంటే.. నా ముఖం.. నా ఇష్టం!" అంటూ ఘాటుగా స్పందించింది. అయినా, తన ముఖానికి మేకప్ తప్ప ఏదీ చేయలేదనీ, అయినప్పటికీ కొందరు నమ్మడం లేదనీ వాపోయింది. ఇంకా ఏదేదో మాట్లాడుతూనే ఉంటారనీ, అలా గాసిప్స్‌ను ప్రచారం చేయడం సరైన పద్ధతికాదని హితవుపలికింది.

# పెళ్లి తర్వాత శోభిత-చైతూ జంట ప్లానింగ్ మాములుగా లేదు..



అక్కినేని కుటుంబంలో కొత్త అధ్యాయం మొదలైంది. సమంతతో విడాకుల తర్వాత నాగ చైతన్య జీవితంలోకి వచ్చిన శోభిత దూళిపాళ్ల ఇప్పుడు అక్కినేని ఇంటి పెద్ద కోడలిగా తన స్థానాన్ని సంపాదించుకుంది. పెళ్లి జరిగిన నాటి నుంచి శోభిత పేరు తరచూ వార్తల్లో వినిపిస్తూనే ఉంది. 2024 డిసెంబర్ 4న నాగ చైతన్య%--%శోభిత దూళిపాళ్ల వివాహం ఘనంగా జరిగింది. అతి కొద్దిమంది సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ పెళ్లి వేడుక అన్నపూర? స్టూడియోలోని అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం ఎదుట జరగడం విశేషంగా నిలిచింది. ఈ వివాహానికి పలువురు సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించగా, ఆ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విస్త ృతంగా వైరల్ అయ్యాయి.

పెళ్లి తర్వాత నాగ చైతన్య కెరీర్ కూడా ఊపందుకుంది. శోభితతో వివాహానంతరం విడుదలైన 'తండేల్' చిత్రం భారీ విజయాన్ని అందుకోవడంతో ఇది చైతూ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. దీంతో అక్కినేని ఇంటికి శోభిత అడుగుపెట్టిన తర్వాత చైతూకు లక్ కలిసి వచ్చిందన్న మాటలు ఇండస్ట్రీలో వినిపించాయి. ఇదిలా ఉండగా పెళ్లి పూర్తై ఏడాది గడిచిన సందరరేగా శోభిత తన ఆనందాన్ని వ్యక్తం చేయడం మరోసారి అభిమానుల ద ృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో నాగ చైతన్య%--%శోభిత ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి గురించి ఆసక్తికర కథనాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. పెళ్లి అయిన వెంటనే ఈ జంట హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 48లో ఉన్న ఓ లగ్జరీ హౌజ్‌లోకి షిఫ్ట్ అయ్యారని సమాచారం. ఈ ఇంటి విలువ దాదాపు రూ.45 కోట్ల వరకు ఉంటుందని టాక్. ఈ లగ్జరీ హౌజ్‌లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా గ్రీనరీ ఉండటంతో పాటు, ఒకప్పటి గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా డిజైన్ చేశారని తెలుస్తోంది. అన్ని గదుల్లో సహజ వెలుతురు పడేలా ఇంటి నిర్మాణం చేయగా, విశాలమైన వరండాలు, హోమ్ థియేటర్, లైబ్రరీ, జిమ్, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలతో ఈ నివాసం మరింత ప్రత్యేకంగా మారింది. పెళ్లికి ముందే నాగ చైతన్య, శోభిత ఇద్దరూ కలిసి తమ అభిరుచులకు తగ్గట్టుగా ఈ ఇంటిని ప్లాన్ చేసుకున్నారని, ఇందులో నాగార్జున పెద్దగా జోక్యం చేసుకోలేదని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.



## అప్పటి ప్రేమలే గొప్పవి..

90ల నాటి ప్రేమలే ఎంతో గొప్పవనీ, వాటినే తాను బలంగా నమ్ముతానని అంటున్నది బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే. నేటితరం ఫాలో అవుతున్న డేటింగ్ ట్రెండ్స్, ఆధునిక హుక్‌అప్ సంస్కృతికి తాను పూర్తిగా వ్యతిరేకమని చెబుతున్నది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వ్యక్తిగత జీవితం, ఫ్యామిలీ వ్యాల్యూస్ గురించి తన అభిప్రాయాలను పంచుకున్నది. తాను కుటుంబానికి, ఫ్యామిలీ ఎమోషన్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించింది. "నేను నా కుటుంబాన్ని ఎంతో ప్రేమిస్తున్నా. నా భాగస్వామి కూడా అలాగే ఉండాలని ఆశిస్తున్నా. అంతేకాదు.. అతని కుటుంబం కూడా నా కుటుంబంలాగే మారాలని కోరుకుంటున్నా!" అంటూ.. ఫ్యామిలీ ఎమోషన్స్ గురించి చెప్పుకొచ్చింది. పాతకాలం నాటి సాంప్రదాయ ప్రేమకథలంటే తనకు ఎంతో నమ్మకమనీ.. అదే తాజా సినిమాలో తాను పోషించిన రూమీ పాత్రకు తనను మరింత దగ్గర చేసిందనీ అంటున్నది. అనన్య మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు నెటిజన్లు.. అనన్య పాండేపై వచ్చిన డేటింగ్ రూమర్స్‌ను గుర్తుచేస్తున్నారు. ఇషాన్ ఖత్తర్, కార్తిక్ ఆర్యన్, ఆదిత్యరాయ్ కపూర్ వంటి స్టార్లతో డేటింగ్ ముచ్చట్ల గురించీ చెప్పాలని కామెంట్లు పెడుతున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు చంకీ పాండే కూతురైన అనన్య.. హిందీ పరిశ్రమలో అత్యంత పాపులర్ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నది. తన గ్లామర్, స్టయిల్, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103